# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, మార్చి 18, 2024


HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేటి నుంచి ఓ మోస్తరు వర్షాలు!

**ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలకు 'పసుపు' హెచ్చరిక**

**కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో 5 సెం.మీ. వర్షపాతం నమోదు**

**హైదరాబాద్:** రాష్ట్రంలో సోమవారం నుంచి 4 రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. సోమ, మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. కొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. 'పసుపు' రంగు హెచ్చరిక జారీ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వికారాబాద్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లో కురుస్తాయంది. మహారాష్ట్ర నుంచి కర్ణాటక వీదుగా ఉత్తర కేరళ వరకు ద్రోణి కొనసాగుతున్నట్లు తెలిపింది. వర్షాలు కురిసే జిల్లాల్లో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవడం, రవాణా వ్యవస్థ స్తంభించడం, - మిగతా 2వ పేజీలో

# ఇక పీసీసీ అధ్యక్షుడిగా రాజకీయం చూపిస్తా

మా సర్కారును పడగొడతామంటే ఊరుకుంటామా?
ఈ రోజే ఒక గేటు తెరిచాం..
కాంగ్రెస్‌లోకి చేరికలపై సీఎం రేవంత్‌రెడ్డి
గంజాయి మొక్కలు తొలగించే పనిలో ఉన్నా
2050 లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళిక
'మీట్ ది మీడియా'లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు



'మీట్ ది మీడియా' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

'మా ప్రభుత్వం కూలిపోతుందని భారాస, భాజపా నాయకులు అంటున్నారు. అందుకే మేము కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడంలేదు. ఇప్పటివరకూ ముఖ్యమంత్రిగా సంయమనంతో ఉన్నా. ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా పని మొదలుపెడతా. నా రాజకీయం చూపిస్తా. మా పార్టీలోకి పొద్దునే ఒక గేటు తెరిచా.. మొత్తం ఇంకా తెరవలేదు. ఇవాళ ఒక ఎంపీ, ఎమ్మెల్యేకు గేటు ఓపెన్ చేశాం. అధిష్ఠానం సూచనల మేరకే చేరికలుంటాయి"- సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: కేసీఆర్ నయా నిజాంలా వ్యవహరించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. నిజాంకు కేసీఆర్ నకలు అని.. తాను అభివృద్ధి, సంక్షేమాలను అమలుచేశానని చెప్పుకొన్న ఆయన.. వారసత్వ రాజకీయాన్ని ప్రజల నెత్తిమీద రుద్దాలనుకున్నారని, వారి స్వేచ్ఛను హరించారని ధ్వజమెత్తారు. అందుకే కారు షెడ్డుకు వెళ్లిందని, కేసీఆర్ కుటుంబం ఇంటికి పోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలు ఆయన విధానాలను తిరస్కరించి, ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని తెలిపారు. తమ 100 రోజుల ప్రజా ప్రభుత్వంలో తెలంగాణవాసులకు స్వేచ్ఛను అందించామన్నారు. రాష్ట్రంలో కొన్ని గంజాయి మొక్కలు దుర్గంధం వెదజల్లుతున్నాయని.. వాటితో పాటు కలుపు మొక్కలను సమూలంగా తొలగించే పనిలో ఉన్నామన్నారు. ధర్నాచౌక్ వద్దన్న వాళ్లను కూడా అక్కడ ధర్నాలు చేసుకోవడానికి అనుమతించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమేరకు స్వేచ్ఛ ఇచ్చిందీ అనడానికి ఇదొక్కటే ఉదాహరణ అని సీఎం రేవంత్ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకెళుతున్నామన్నారు. ప్రతి రంగంలోనూ ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, 2050 లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి నమూనాను రూపొందించామని స్పష్టం చేశారు. 100 రోజుల ప్రజాపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'మీట్ ది మీడియా' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబరు 17కు.. డిసెంబరు 3కు మధ్య సారూప్యత

"1948వ సంవత్సరం సెప్టెంబరు 17న రాచరిక నిరంకుశత్వం నుంచి విముక్తి లభించింది. తెలంగాణలో 2023 డిసెంబరు 3కు కూడా అంతే ప్రత్యేకత ఉంది. ప్రపంచం అబ్బురపడేలా ఆరోజు ప్రజలు తీర్పునిచ్చారు. ఈ పోలిక, ఈ ప్రస్తావన అనాలోచితంగానో, విశ్లేషించకుండానో నేను తేవడం లేదు. ఏడు తరాలు ఈ ప్రాంతాన్ని పాలించిన నిజాం.. ఉస్మానియా యూనివర్సిటీ.. ఉస్మానియా ఆసుపత్రి.. మొజంజాహి మార్కెట్.. జలాశయాలు ఏర్పాటుచేశారు. కానీ 'ప్రజలు కట్టు బానిసలుగా ఉండాలి. వెట్టిచాకిరీ చేయాలి. ఎనిమిదో తరం కూడా మా వారసులే అధికారంలో ఉండాలి' అని కోరుకున్నారు. ప్రజలు కట్టు బానిసత్వాన్ని, వెట్టిచాకిరీని వ్యతిరేకించారు. నిజాం ఎన్ని అభివృద్ధి పనులు చేసినా.. ఆయన నిరంకుశ వైఖరి ప్రజల్లో తిరుగుబాటుకు కారణమైంది. కమ్యూనిస్టుల రూపంలో సాయుధ రైతాంగ పోరాటం ఉద్భవించింది. ప్రజలకు స్వేచ్ఛ లభించిన రోజే 1948..సెప్టెంబరు 17. అలా ఏర్పడిన స్వేచ్ఛను తెలంగాణ ఏర్పాటు తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వ హయాంలో ప్రజలు కోల్పోయారు. ఎన్నికల సందర్భంగా ఆయన తన ప్రతి ప్రసంగంలోనూ.. 'కాళేశ్వరం, సచివాలయం నిర్మాణాలు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, దళితబంధు, రైతుబంధు వంటి పథకాల గురించి ప్రస్తావించారు. మళ్లీ రాచరికపు పోకడలతో.. వారసత్వంగానే ఈ ప్రాంతంలో ఆధిపత్యాన్ని చెలాయించాలని భావించారు. నాడు ఖాసిం రిజ్వీతో నిజాం తన ఆధిపత్యాన్ని ప్రశ్నించిన వారిపై సామూహిక దాడులు చేయించి, వేల మంది ప్రాణాలను ఎలా బలిగొన్నాడో.. చంద్రశేఖర్‌రావు కూడా తెలంగాణలో తన ఆధిపత్యాన్ని, అధికారాన్ని, వారసత్వాన్ని మన నెత్తిన రుద్దాలనుకున్నారు. ఎవరికీ దర్శనమిచ్చేవారు కాదు. విజ్ఞప్తులు తీసుకునేవారు కాదు. తెలంగాణ సమాజం బానిసత్వాన్ని సహించదని చరిత్ర చెబుతోంది. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు మార్పు కోరుకున్నారు. డిసెంబరు 3న ఇచ్చిన తీర్పులో ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని అధికారం నుంచి దించారు. నూటికి నూరు శాతం ఈ రెండు తేదీలకూ మధ్య సారూప్యత ఉంది.

**తెలంగాణ సంస్కృతిని కనుమరుగు చేశారుట?:** తెలంగాణ సంస్కృతిని కేసీఆర్ అధికారంలోకి వచ్చాక క్రమేణా కనుమరుగు చేశారు. తన ఆలోచననే మనపై రుద్దాలనే విధానాన్ని అవలంబించారు. ఉద్యమంలో వాహనాల నంబరు ప్లేట్లపై టీజీ అని రాసుకుంటే.. తెరాస(ప్రస్తుత భారాస)కు నకలుగా టీఎస్ కోడ్‌ను తీసుకొచ్చారు. తన కుటుంబ సభ్యురాలి పోలికలుండాలనే ఉద్దేశంతో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దారు. జయజయహే తెలంగాణ గీతాన్ని నిషేధించారు. తెలంగాణ అధికార చిహ్నంలోనూ రాచరిక పోకడలను తీసుకొచ్చారు. మా ప్రభుత్వం వాహన రిజిస్ట్రేషన్లకు మళ్లీ టీజీ కోడ్‌ను అమలుచేసింది. జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. తెలంగాణ తల్లి విగ్రహంలో, రాష్ట్ర చిహ్నంలోనూ కవులు, కళాకారులను సంప్రదించి, తెలంగాణ అస్తిత్వం కనిపించేలా రూపుదిద్దనున్నాం. ప్రగతిభవన్ ముళ్ల కంచెను బద్దలుకొట్టాం. సచివాలయంలో అందరికీ ప్రవేశం కల్పించాం. మేం పాలకులం కాదు.. సేవకులమని నిరూపించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. పరిపాలన వికేంద్రీకరణ చేసి పారదర్శక పాలన అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదలను ఆదుకుంటున్నాం. 26 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నాం. ఇప్పటివరకు 8 లక్షల కుటుంబాలు రూ.500 గ్యాస్ సిలిండర్లను అందుకున్నాయి. రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాం.

ఇంటి పేరు తన్నీరైతే.. మీరు పన్నీరు కాదు

రాష్ట్రంలో 38 లక్షల కుటుంబాలు ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత కరెంటును ఉపయోగించుకున్నాయి. జీరో బిల్లుతో పేదలకు ఉచితంగా కరెంటు ఇస్తోంటే.. కొందరు అడ్డు తగులుతున్నారు. కొన్ని గంజాయి మొక్కలు దుర్గంధం - మిగతా 2వ పేజీలోశీ

# మోదీ పాలనపై అభిమానంతోనే భాజపాలో చేరికలు



**కవిత అరెస్టుపై భారాస ఆందోళనలు సరికాదు**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**కమలదళంలో చేరిన అరూరి రమేశ్**

**హైదరాబాద్, సోమాజిగూడ:** ప్రధాని మోదీ పాలన పట్ల అభిమానంతోనే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు భాజపాలో చేరుతున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో ప్రధాని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఆదివారం భారాస మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భాజపాలో చేరారు. ఈ సందర్భంగానూ, సోమాజి గూడలో భాజపా లీగల్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ విభాగం ఆధ్వర్యం లో బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన 'అడ్వొకేట్స్ మీట్'లో, భాజపా రాష్ట్ర కార్యాలయంలో 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగానూ కిషన్‌రెడ్డి మాట్లాడారు. "తెలంగాణ రాజకీయాల్లో భారాస పని అయిపోయింది. ప్రస్తుతం భాజపాకు సానుకూల వాతావరణం ఉంది. మోదీ నాయకత్వానికి మద్దతు పెరుగుతోంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ సీట్లు గెలిచేలా భాజపా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి. రానున్న ఎన్నికల్లో భాజపా కూటమి 400కు పైగా సీట్లు సాధిస్తుంది. గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసింది. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేయడం వల్ల ఆర్జీ(రాహుల్ గాంధీ) పన్ను పడుతోంది. ఇక్కడ బెదిరించి వసూలు చేసి.. వారికి పంపే ప్రయత్నం జరుగుతోంది. దీంతో వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు.

### కవిత అరెస్టుతో భాజపాకు సంబంధంలేదు

ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో భాజపాకు సంబంధం లేదు. ఆమె దిల్లీకి వెళ్లి ఒప్పందాలు చేసుకుంటే తెలంగాణకు సంబంధమేంటి? తెలంగాణ ప్రజల మేలు కోసం దిల్లీలో మద్యం వ్యాపారం చేశారా? 'మీరు సీఎం అయితే తొలి పనిగా ఏం చేస్తారు' అని ఓ ఛానల్ వారు అడిగితే మద్యాన్ని నిషేధిస్తానని కవిత అన్నట్లు ఓ వీడియో వైరల్ అవుతోంది. మద్యం కుంభకోణంపై భారాస నేతలు ప్రధానిపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. కవితకు మద్దతుగా భారాస నాయకులు, కార్యకర్తలు ఆందోళనలు చేయడం సరికాదు. మద్యం గొలుసు దుకాణాల విషయంలో భారాస బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది.

### కాంగ్రెస్ హామీల అమలుకే గ్యారంటీ లేదు

రాష్ట్రంలో కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప ఏదీ నెరవేర్చలేదు. పథకాలకు నిధులు ఎలా సమకూరుస్తారో వారికే తెలియదు.

# రామగుండంలో సింగరేణి విద్యుత్కేంద్రం!

**800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు నిర్మాణానికి ప్రతిపాదన**

**జెన్‌కో పాత థర్మల్ కేంద్రాన్ని అప్పగించాలని ప్రభుత్వానికి వినతి**

**హైదరాబాద్:** విద్యుదుత్పత్తి పెంపుపై సింగరేణి ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఏటా డిమాండ్ పెరుగుతుండటంతో థర్మల్ విద్యుత్కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం రామగుండంలో ఉన్న జెన్‌కోకు చెందిన పాత 62.5 మెగావాట్ల థర్మల్ కేంద్రాన్ని తమకు అప్పగిస్తే.. దాన్ని తొలగించి, అదే స్థలంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 800 మెగావాట్ల థర్మల్ కేంద్రం నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రామగుండంలోని పాత ప్లాంటును నిర్మించి 50 ఏళ్లు దాటింది. దాన్ని వెంటనే మూసివేయాలని జెన్‌కో సాంకేతిక నిపుణుల బృందం ఆరు నెలల క్రితమే సిఫార్సు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్లాంటుపై జెన్‌కోకు ఇప్పటికే రూ.160 కోట్లకు పైగా నష్టాలు వచ్చాయి. దీన్ని మూసివేస్తే అక్కడున్న 250 ఎకరాల స్థలం తమకు అప్పగించాలని సింగరేణి కోరింది. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

### జైపూర్‌లో మరో రెండు ప్లాంట్లు!

సింగరేణికి ఇప్పటికే మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1,200 మెగావాట్ల విద్యుత్కేంద్రం ఉంది. అక్కడున్న ఖాళీ స్థలంలో మరో 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు కసరత్తు చేస్తోంది. అక్కడే మరో 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కేంద్ర బొగ్గు శాఖ తాజాగా సింగరేణికి సూచించింది. ఇది కూడా కార్యరూపం దాల్చితే సొంతంగానే 1,600 మెగావాట్ల ప్లాంట్లను జైపూర్‌లో నిర్మించాలి. మరోవైపు,



రామగుండంలోనూ మరో 800 మెగావాట్ల ప్లాంటు నిర్మిస్తామంటూ సంస్థ ప్రతిపాదించడం గమనార్హం. విద్యుదుత్పత్తిపై ఆదాయంతో పాటు బాగా లాభాలు వస్తుండటంతోనే థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుపై సింగరేణి దూకుడుగా ముందుకెళ్లాలని యోచిస్తోంది.

### 800 మెగావాట్ల ప్లాంటుకు రూ.10 వేల కోట్ల పెట్టుబడి!

దేశంలో కొత్తగా థర్మల్ కేంద్రం నిర్మాణానికి ఒక్కో మెగావాట్‌కు సగటున రూ.11 కోట్ల నుంచి రూ.12 కోట్ల వ్యయమవుతోంది. 800 మెగావాట్ల ప్లాంటు నిర్మించాలంటే 300 ఎకరాలు కావాలి. రామగుండంలో 250 ఎకరాలే ఉండటంతో పక్కనే ఉన్న 50 ఎకరాల ప్రైవేటు భూములను సింగరేణి సేకరించాల్సి వస్తుంది. ఈ ఖర్చులన్నీ కలిపితే 800 మెగావాట్ల ప్లాంటుకు దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని ఇంజినీర్ల అంచనా. జైపూర్‌లోనూ రెండు 800 మెగావాట్ల ప్లాంట్లకు మరో రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలి. ఇవన్నీ పూర్తయితే సౌర విద్యుత్ ప్లాంట్లతో కలిపి సింగరేణి సొంత విద్యుత్కేంద్రాల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం 4 వేల మెగావాట్లు దాటుతుందని అంచనా. ప్రస్తుతం రాష్ట్ర జెన్‌కో ప్లాంట్ల మొత్తం సామర్థ్యం కూడా ఇంతే ఉంది.

# వాట్సాప్ చాటింగ్‌లు, లావాదేవీలపై ఆరా!

**కస్టడీలో తొలిరోజున కవితకు ప్రశ్నలు సంధించిన ఈడీ**

**ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన వారితో సంప్రదింపులపై ఆరా**

**ఈడీ కార్యాలయంలో ఆరు గంటల పాటు విచారణ**

**కవితను కలిసిన భర్త అనిల్, కేటీఆర్, హరీశ్‌రావు**

**లాయర్ విక్రమ్ చౌదరితో కేటీఆర్, హరీశ్ ప్రత్యేక భేటీ**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కస్టడీలోకి తీసుకున్న ఈడీ అధికారులు తొలిరోజున ఆమెను సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగిందర్ సింగ్ నేతృత్వంలో ఆదివారం ఈ విచారణ కొనసాగినట్లు తెలిసింది. ఈ కేసులో ఇతర నిందితులతో వాట్సాప్ చాటింగ్‌లు, కొందరు మధ్యవర్తుల ద్వారా జరిగిన లావాదేవీలు, లిక్కర్ స్కామ్‌లో లబ్ధి పొందేందుకు

## నేటి నుంచి ఓ మోస్తరు వర్షాలు!

లోతట్టు ప్రాంతాల్లో వరద చేరే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ జారీ చేసిన హెచ్చరికల్లో పేర్కొంది.

**తొమ్మిది జిల్లాల్లో వర్షపాతం నమోదు**

రాష్ట్రంలో శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 9 జిల్లాల్లో వందకుపైగా ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలాల్లో 5 సెం.మీ., కరీంనగర్‌లో 4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆదివారం కామారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలు పడ్డాయి. వర్షాలతో రాష్ట్రమంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు తగ్గుముఖం పట్టాయి.

## వాట్సాప్ చాటింగ్‌లు, లావాదేవీలపై ఆరా!

ముడుపులు ఇచ్చారన్న ఆరోపణలపై ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. అలాగే ఈ కేసులో ఇప్ప టికే అరెస్టు అయిన వారితో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి? వారితో ఏమేం సంప్రదింపులు జరిపారన్న అంశాలపై ఆరా తీసినట్టు తెలిసింది. కేసులో అప్రూవర్లుగా మారినవారు ఇచ్చిన సమాచారాన్ని కవిత ముందుంచి.. దాని ఆధా రంగా పలు ప్రశ్నలు అడిగినట్టు సమాచారం. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన విచారణ సాయంత్రం ఆరుగంటల వరకు సుదీర్ఘంగా కొనసాగిందని.. మధ్యలో విరామం పోగా ఆరు గంటల పాటు కవితను ప్రశ్నించారని తెలిసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ విచారణ మొత్తాన్ని ఈడీ అధికారులు వీడియో రికార్డు చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**కవితను కలసిన కుటుంబ సభ్యులు**

ఆదివారం సాయంత్రం 5.50 గంటల సమ యంలో కవిత భర్త అనిల్‌కుమార్, కేటీఆర్, హరీశ్‌రావు, న్యాయవాది మోహిత్‌రావు తది తరులు ఢిల్లీలోని ఈడీ కార్యాల యానికి చేరుకు న్నారు. సుమారు రెండు గంటల తర్వాత రాత్రి 7.50 గంటల సమయంలో బయటికి వచ్చారు. మీడియాతో మాట్లాడకుండానే వెళ్లి పోయారు. అయితే కవితను కలసిన సందర్భంగా.. ఏమాత్రం అధైర్యపడొద్దని, న్యాయం జరుగుతుందని వారు భరోసా ఇచ్చారని.. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారని సమాచా రం. ఇక లాయర్ మోహిత్‌రావు పలు న్యాయ పరమైన అంశాలపై కవితకు సూచనలు చేసి నట్టు తెలిసింది. కాగా.. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తదితరులు కూడా ఈడీ కార్యాలయా నికి చేరుకున్నా.. ఈడీ అధికారులు కవితను కలిసేందుకు వారిని అనుమతించలేదు.

**విక్రమ్ చౌదరితో ప్రత్యేక భేటీ:** మద్యం విధానం కుంభకోణం కేసులో కవిత తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరితో కేటీఆర్, హరీశ్‌రావు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆదివారం ఉదయం 11.30 గంటలకు ఢిల్లీకి చేరుకున్న కేటీఆర్, హరీశ్‌రావు తొలుత బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కాసేపటి తర్వాత విక్రమ్ చౌదరి నివాసానికి వెళ్లారు. కవిత కేసు విచారణ విషయంలో న్యాయ అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశంపై సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహిత్గీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించినట్టు తెలిసింది. సుమారు రెండు గంటలపాటు ఈ సమావేశం జరిగిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## గ్యారంటీల అమలుకు ‘డిజిటల్ క్యాంపెయిన్’

### పథకాల అమలులో కాంగ్రెస్ చేతులెత్తేసింది: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలను ఎన్నోరకాలుగా మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాల్సిందేనని, ఈ దిశగా ఒత్తిడి చేసేందుకు బీజేపీ రాష్ట్ర పార్టీ డిజిటల్ క్యాంపెయిన్ మొదలు పెట్టిందన్నారు. ఆదివారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రశ్నిస్తున్న తెలంగాణ పోస్టర్, వెబ్‌సైట్‌ను రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అహంకారం, నియంతృత్వం, నిరంకుశత్వంతో కేసీఆర్ ఓడిపోయినా తెలంగాణ ప్రజలు మాత్రం గెలవలేదన్నారు. అనేక తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. పథకాల అమలులో చేతులెత్తేసిందని విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతులకు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ.15 వేలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక రకాల గ్యారంటీలంటూ మభ్యపెట్టి ప్రజలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.

## నేడు జగిత్యాలకు ప్రధాని మోదీ

### సభకు పొంచి ఉన్న వర్షం గండం

**కరీంనగర్:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ జగిత్యాలకు రానున్నారు. నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా సోమవారం జగిత్యాలలోని గీతా విద్యాలయ మైదానంలో విజయ సంకల్పసభ పేరుతో నిర్వహించతలపెట్టిన సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భద్రతా ఏర్పాట్లను నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్‌సీజీ)తోపాటు పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. సభ బందోబస్తుకు 1,600 మందికిపైగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే హెలికాప్టర్ల ల్యాండింగ్ ట్రయల్స్, కాన్వాయ్ ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించారు. మైదాన పరిసరాలను పూర్తిగా ఎన్‌ఎస్‌జీ బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం, పీఎఫ్ఐ, ఐఎస్ఐ తదితర ఉగ్రవాద సానుభూతిపరులకు పట్టున్న ప్రాంతం కావడంతో కేంద్ర, రాష్ట్ర అధికారులు భద్రత విషయంలో ఎక్కడా రాజీపడటం లేదు. అయితే జగిత్యాల విజయసంకల్ప సభకు వర్షం గండం పొంచి ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, 30–40 కిమీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ(ఐఎండీ) ఆదివారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వర్షం, ఈదురుగాలుల హెచ్చరిక నేపథ్యంలో అధికారులు హెలికాప్టర్ ల్యాండింగ్, కాన్వాయ్ మూమెంట్ విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు, ప్రత్యామ్నాయాలు సిద్ధం చేశారు.

## కవితను కలిసిన కుటుంబసభ్యులు

**దిల్లీ:** దిల్లీ మద్యం కేసులో అరెస్టయి ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవితను ఆదివారం సాయంత్రం కుటుంబసభ్యులు కలిశారు. రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్యలో ఆమెను కలవడానికి రౌజ్ అవెన్యూకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి అనుమతిచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కవిత భర్త అనిల్‌కుమార్, సోదరుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, న్యాయవాది మోహిత్‌రావులు ఈడీ కార్యాలయంలో ఆమెను కలిశారు. తొలి రోజైన ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కవితను ఈడీ విచారించింది. విచారణ ముగిసిన తర్వాత ఆమెను కలవడానికి కుటుంబసభ్యులకు అధికారులు అవకాశం ఇచ్చారు. ఈడీ కార్యాలయం వరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కూడా వచ్చినా.. వారు బయటే ఉండిపోయారు. కవితను కలిసిన తర్వాత కుటుంబసభ్యులెవరూ మీడియాతో మాట్లాడలేదు.

# ఇక పీసీసీ అధ్యక్షుడిగా రాజకీయం చూపిస్తా

(మొదటి పేజీ తరువాయి)

వెదజల్లుతున్నాయి. ‘జీరో బిల్లుకు ముందు డబ్బులు కట్టు.. ఆ తర్వాత అమలుచేయి..’ అని విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ చెబుతున్నారు. మీ ఇంటి పేరు తన్నీరు ఉంటే మీరు పన్నీరు అనుకుంటున్నారేమో.. తెలివితేటలు మానుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలకు రూ.40 వేల కోట్ల బకాయిలు పెట్టారు. మాకూ లెక్క ఉంటుంది. పేదలకు జీరో బిల్లు అమలు చేసి తీరుతాం. కొందరు ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటున్నాం.

**600 శాతం అప్పులు పెంచారు**

మేం గత ప్రభుత్వం చేసిన అప్పుల గురించి మాట్లాడితే.. వాళ్లు(భారాస) ఆస్తుల గురించి మాట్లాడుతున్నారు. కానీ మీరు(కేసీఆర్ ప్రభుత్వం) చెల్లించకుండా వదిలేసిన బిల్లులు ఎవరు కడతారు? రాష్ట్రంపై ఇప్పుడు రూ.9 లక్షల కోట్ల అప్పుల భారం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు ఏడాదికి ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పు రూ.6 వేల కోట్లు ఉండేది. ఇప్పుడు ఏడాదికి రూ.64 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి కేసీఆర్ తీసుకొచ్చారు. 600 శాతం అప్పులు పెంచారు. మిగతావి కూడా కలవడంతో.. ఇప్పుడు ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పుల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వంతో, గవర్నర్‌తో సామరస్యపూర్వక విధానాలతో ముందుకెళ్తున్నాం. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ వేదిక. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి రూ.వేల కోట్లకు చేరింది. చట్టబద్ధంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఏ జీవోనూ దాచి పెట్టాల్సిన అవసరం లేదు. త్వరలో సమాచార హక్కు కమిషన్‌ను ఏర్పాటుచేస్తాం. బతుకమ్మను కొందరు వ్యాపార వస్తువుగా, ఆటవస్తువుగా మార్చారు. ఎవరున్నా.. లేకున్నా బతుకమ్మ, బోనాల పండగలు జరుగుతాయి. ప్రైవేటు సంస్థ చేతిలో ఉన్న ధరణిని ప్రభుత్వ సంస్థకు అప్పగించాం. ధరణి పోర్టల్‌ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే తప్ప.. అసలు విషయం బయటపడదు. తప్పులకు కారణమైన వారిని ఉపేక్షించేది లేదు. ఈటలకు చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్రంతో విచారణ చేయించాలని డిమాండ్ చేయాలి. ఆర్.ఎస్.ప్రవీణ్ అంటే నాకు ఇప్పటికీ గౌరవం ఉంది. ఉద్యోగంలో ఉంటే డీజీపీ అయ్యేవారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ పదవిని ఆఫర్ చేస్తే.. ఆయన ఒప్పుకోలేదు. మ్యాచింగ్ గ్రాంట్ల ద్వారా కేంద్ర నిధులను రాష్ట్రానికి తీసుకొస్తాం. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర నిధులను 60:40 నిష్పత్తిలో తీసుకుంటాం. అందుకు దరఖాస్తు చేశాం. మేం జీఎస్టీపై దృష్టిపెడితే ఆదాయం పెరిగింది. ప్రవాస భారతీయుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును నెలకొల్పుతాం. అధిష్ఠానం ఆదేశిస్తే ఏపీలో ఎన్నికల పర్యటనలు చేస్తా. నాయకులు, అధికారులపై వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలుండవు. అవకతవకలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటాం” అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా టినీ లేర్నర్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం




**సిద్ధిపేట:** టినీ లేర్నర్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు .చిన్నారులు ఆటపాటలతో ముద్దు ముద్దు మాటలతో అన్యువల్ డే ఫంక్షన్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందిలి. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అయోధ్య రెడ్డి 42 వ వార్డు కౌన్సిలర్ కాటం రఘురాం వచ్చి పిల్లలతో ముచ్చటించారు వారి ఆటపాటలకు, వారి చిన్ని చిన్ని పలుకులకు ముగ్దులం అయ్యామని చాలా సంతోషం వ్యక్తం చేశారు , ఈ వయసులోనీ పిల్లలతో తల్లిదండ్రులు కానీ టీచర్లు కానీ ప్రేమతోనే ఉండాలని పిల్లలు కు ప్రేమనే పంచాలని ప్రేమతోనే విద్యాబుద్ధులు చెప్పాలని ఇలా తల్లిదండ్రులకు టీచర్లకు పలు సూచనలు చేశారు, పెద్ద పిల్లలతో పోల్చినప్పుడు ఈ ప్లే స్కూల్లో చదువుతున్నటువంటి పిల్లలతో కొద్దిగా కష్టంగా ఉంటది ఐనా కూడా భవాని మేడం చాలా ఓపికతో పిల్లలతో మమేకమై స్కూల్ రన్ చేయడం చాలా అభినందనీయమని, ఈ చిన్నారి పిల్లలకు డ్యాన్స్ లు పాటలు మాటలు తో అన్యువల్ డే సెలబ్రేషన్స్ అద్భుతంగా నిర్వహించారని కితాబు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ నాయిని భవాని మేడం టీచర్లు పాల్గొనడం జరిగింది.

# జంపింగ్‌లు షురూ

**అధికార పార్టీలోకి ప్రారంభమైన చేరికలు**

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్**

**పార్టీకి, శాసనసభ్యత్వానికి రాజీనామా**

**చేయకుండానే కండువా మార్పు**

**మరింత పదునెక్కే అవకాశం ఉందనే చర్చ**

**ఆసక్తి రేకెత్తిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలకు నగారా మోగిన మరుసటి రోజే రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడవకుండానే ఎమ్మెల్యేలు పార్టీ మారడం ప్రారంభమైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ పక్షాన గెలిచిన మాజీ మంత్రి దానం నాగేందర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి గానీ, శాసనసభ్యత్వానికి గానీ రాజీనామా చేయకుండానే ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం, ఇక నుంచి తన రాజకీయం ఏంటో చూపిస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వక భేటీ పేరిట కలిసినప్పటికీ ఇప్పటివరకు ఎవరూ పార్టీ మారలేదు. కానీ గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ పార్టీలోకి, నగరానికి చెందిన ఓ ఎమ్మెల్యే రావడంతో రాజకీయం రసకందాయంలో పడిందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఏ క్షణమైనా, ఏమైనా జరగవచ్చనే ఆలోచనతోనే ఎమ్మెల్యేలను అధికారికంగా పార్టీలో చేర్చుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని, ఆపరేషన్ ఆకర్ష్‌కు ఇక మరింత పదును పెట్టే క్రమంలో గేమ్ స్టార్ట్ చేసిందని చెబుతున్నారు.

**టచ్‌లో 26 మంది?:** ఇటీవల ఎన్నికల్లో బీఆర్ఎస్ పక్షాన మొత్తం 39 మంది ఎమ్మెల్యేలు గెలుపొందగా, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆ సంఖ్య 38 అయ్యింది. అయితే వీరిలో మూడింట రెండొంతుల మంది అంటే 26 మంది కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే మెదక్ జిల్లాకు చెందిన నలుగురు, రంగారెడ్డి నుంచి ఇద్దరు, మేడ్చల్ నుంచి ఇద్దరు, కొత్తగూడెం జిల్లా నుంచి ఒక ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. వీరంతా కాంగ్రెస్‌లో చేరతారా లేక మర్యాదపూర్వకంగానే కలిశారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అదే సమయంలో ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వస్తే తాము అండగా నిలుస్తామని తనను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హామీ ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పడం ఆసక్తి రేకెత్తిస్తోంది. మరోవైపు ఈ రోజే గేట్లు తెరిచానని, అవతలివైపు ఎంతమంది ఉంటారో తనకు తెలియదంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కూడా ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఉత్కంఠకు తావిస్తున్నాయి.

**నాటి బీఆర్ఎస్ తరహాలోనే!**

ఓటుకు కోట్లు వ్యవహారం తర్వాత అప్పటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్రమత్తమై భవిష్యత్తులో ప్రభుత్వానికి ప్రమాదం లేకుండా ఉండేందుకు అనే కారణం చూపుతూ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. అయితే అప్పటి నుంచీ ఈ వ్యవహారాన్ని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తప్పుపడుతూనే ఉంది. ఒక పార్టీలో గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారంటూ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి కూడా గతంలో పలుమార్లు నిలదీశారు. పార్టీ మారిన వారిని ఉరి తీయాలంటూ ఘాటైన వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ ఇప్పుడు ఆయనే స్వయంగా ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రభుత్వంలో కీలక హోదాలో ఉన్న ఓ నాయకుడు మాట్లాడుతూ ‘నాడు కేసీఆర్ సూత్రాన్నే మేం పాటిస్తున్నాం. మా కోట గోడలను పదిలం చేసుకుంటున్నాం.

## కేసీఆర్ ఎక్కడున్నా ‘రజాకార్’ చూడాలి

### సినిమా చూశాక కూడా నిజాం గొప్పోడని అనిపిస్తే ట్వీట్ చేయొచ్చు: బండి

**కరీంనగర్ టౌన్:** నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు పడ్డ బాధలు, గోసను కళ్లకు కట్టినట్లు చూపిన సినిమా ‘రజాకార్’అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని మమత థియేటర్‌లో రజాకార్ చిత్ర యూనిట్, బీజేపీ కార్యకర్తలతో కలిసి సినిమా చూసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియంత నిజాం, రజాకార్ల రాక్షస పాలనపై తెలంగాణ ప్రజ లు చేసిన పోరాటాల చరిత్రను అద్భుతంగా తెరపై చూపిం చారని కొనియాడారు. ఈ వాస్తవాలను నేటి తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సినిమాను ప్రజలకు అందించిన దర్శక, నిర్మాతలు యాట సత్యానారాయణ, గూడూరు నారాయణరెడ్డిని అభినందిం చారు. కేసీఆర్ ఎక్కడున్నా రజాకార్ సినిమా చూడాల న్నారు. ఆ సినిమా చూసిన తర్వాత కూడా నిజాం గొప్పో డు, రజాకార్లు మంచోళ్లని అనిపిస్తే నిరభ్యంతరంగా కేసీఆర్ ‘ట్వీట్’ చేయొచ్చు అని సూచించారు. అవసరమైతే ఆనాడు నిజాం సమాధి ఎదుట మోకరిల్లిన కేసీఆర్ ఫొటోను కూడా ఈ సినిమా చూసిన తర్వాత ట్వీట్ చేయవచ్చని పేర్కొన్నారు.

## ధ్యానంతోనే విశ్వశాంతి

**ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్**

**కన్హాలో ముగిసిన అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం**

**దాజీకి ‘గ్లోబల్ అంబాసిడర్ ఆఫ్ పీస్’అవార్డు**

**నందిగామ/శంషాబాద్ (హైదరాబాద్):** ప్రపంచ శాంతికి ధ్యానం ఒక్కటే మార్గమని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ అభిప్రాయపడ్డారు. మూడు రోజులుగా రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గురూజీ కమ్లేష్ పటేల్ (దాజీ)కు కామన్‌వెల్త్ ఆధ్వర్యంలో గ్లోబల్ అంబాసిడర్ ఆఫ్ పీస్ అవార్డు రావడం ఆనందకరమన్నారు. కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ ప్యాట్రిసియా స్కాట్లాండ్ మాట్లాడుతూ.. దాజీ 160 దేశాల్లో 16 వేల మంది వలంటీర్లు, 5 వేల కేంద్రాల్లో 5 మిలియన్లకు పైగా అభ్యాసీలను కలిగి ఉండటం ప్రపంచ స్థాయిలోనే గొప్ప విషయమని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తించి ‘గ్లోబల్ అంబాసిడర్ ఆఫ్ పీస్’ అవార్డు అందజేస్తున్నందుకు సంతోషిస్తున్నామని చెప్పారు. కమ్లేష్ పటేల్ (దాజీ) మాట్లాడుతూ.. తనకు కామన్‌వెల్త్ ఆధ్వర్యంలో అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు అధ్యాత్మికవేత్తలు ధ్యానం చేశారు. కార్యక్రమంలో ప్రపంచ మత పెద్దల మండలి సెక్రటరీ జనరల్ భావాజైన్, సైంటిస్ట్ డాక్టర్ రోలీన్ మెక్‌క్రాటీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాన్సియె ఎస్ బీయింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ జోసెఫ్ బెంటన్ హోవెల్ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సమ్మేళనంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి దంపతులు జగదీప్ ధన్‌ఖడ్, సుధేష్ ధన్‌ఖడ్‌లు తమ పర్యటన ముగించుకుని ఆదివారం ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారిద్దరికీ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గవర్నర్ తమిళి సై, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఘనంగా వీడ్కోలు పలికారు.

# తూప్రాన్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందించాలి..**

**రాష్ట్ర నాయకులు కల్లూరి హనుమంతరావు.**

**ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ..**



**మెదక్ తూప్రాన్ మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిధి :**-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని చిల్డ్రన్స్ హై స్కూల్లో 40 వ సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చిల్డ్రన్స్ హై స్కూల్లో చదువుకున్న ప్రముఖ వ్యాపారవేత , రాష్ట్ర నాయకులు కల్లూరి హనుమంతరావు, హైదరాబాద్ సిఐ రవికుమార్, మెదక్ జిల్లా ఎంపీపీలపోరం అధ్యక్షులు శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ చిల్డ్రన్స్ హై స్కూల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ కలిసి చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామని అందుకోసం తనవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందిస్తున్నారని హనుమంతరావు పేర్కొన్నారు మరియు స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాదం చారిటబుల్ ట్రస్ట్ కు లక్ష రూపాయల విరాళాలు అందిస్తున్నట్టు తెలిపారు. సుమారు 2000 మంది విద్యార్థులు 40 సంవత్సరాలుగా తూప్రాన్ లో విద్యను అభ్యసించిన ప్రముఖ వైద్యులు ఉపాధ్యాయులు వ్యాపారవేత్తలు పూర్వ విద్యార్థుల సమ్మేళనకు వచ్చి తమ తీపి అనుభవాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో నలంద కళాశాల ఇంచార్జ్ రవికుమార్, శివంపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ , వేణుగోపాల్ రెడ్డి, ఇస్లాంపూర్ సంతోష్ రెడ్డి, నాచారం బాదే జయకుమార్, వెంకటేష్, నర్మద సీడ్స్ సందీప్ రావు, సురేష్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి , సంజీవ్ పటేల్, బాలేష్ ,నేతి నాగేష్ గుప్తా, తాటి విశ్వం, వార్త కుమార్, కొట్టంల ఉపేందర్, స్వర్గం మురళి, అహ్మద్, రాజు, వెంకట్, సురేష్, కుమార్, ప్రవీణ్ నవీన్, నర్సింలు, స్కూల్ విద్యార్థులు, చిల్డ్రన్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు మోజెస్, సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



# చైర్మన్ పదవిలో ఎంబిసి 36 కులాలకు అన్యాయం

### చైర్మన్ నియామకంపై రివైజ్ చేయాలి

### ఎమ్మెస్ నరహరి డిమాండ్

సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎంబీసీ జాబితాలో లేని వారికి రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ పదవి ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారని తెలంగాణ రాష్ట్ర సంచార ఎంబీసీ 36 కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ నరహరి మండిపడ్డారు. ఎంబీసీ కులాల పట్ల గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఆక్రోశం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఎంబీసీ చైర్మన్ పదవిని వెంటనే రివైజ్ చేసి ఎంబిసి కులాలకే ఇచ్చి వైస్ చైర్మన్ డైరెక్టర్స్ ను కూడా ఈ కులాలకే అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ కులాలు యాచక వృత్తిలో ఉన్నాయని, అభివృద్ధి చెందిన కులాలకే చైర్మన్ పదవి కట్టబెడితే ఈ కులాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎంబీసీ జాబితాలో ఉన్న 36 కులాలకు మాత్రమే చైర్మన్ పదవి ఇచ్చి ఈ కులాలు అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు.



# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లింగాయత్ బలజ సంఘం

### ఘనంగామహిళా దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర వీర శైవ లింగాయత్ బలిజ సంఘం మహిళామణులు ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ భవణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిటీ సివిల్ కోర్టు న్యాయమూర్తి గుండ్ల రాధిక మాట్లాడుతూ మహిళలంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. మహిళలు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో అద్వితీయ పాత్రను పోషిస్తున్నారని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. సంఘం సెంట్రల్ కమిటీ లోకి నూతనంగా 6మందిని తీసుకుంటున్నట్లు అద్యక్షుడు సంగమేశ్వర్ ప్రకటించడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ బలిజ సంఘం సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.



# లోక్ సభ ఎన్నికల్లో అవినీతి, హింస నిర్మూలనకు పాత్రికేయులు కృషి చేయాలి

### పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ ఆనంద బోస్

### కోల్ కతాలో ప్రారంభమై ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

లోక్ సభ ఎన్నికల్లో జర్నలిస్టులు బాధ్యతగా వ్యవహరించి, అవినీతి, హింసలను అరికట్టేందుకు కృషి చేయాలని పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సీవీ ఆనంద బోస్ పిలుపునిచ్చారు. మీడియా వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడిందని, రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు, అవినీతి నిర్మూలనకు పాత్రికేయులు మరింత కృషి చేయాలని కోరారు. ఆదివారం కోల్ కతా లోని ఇండీ స్మార్ట్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశాలు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశాలను గవర్నర్ ఆనంద బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాగా ప్రజల పక్షాన నిలబడిందని అభివర్ణించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ జనరల్ బలరాం సింగ్ దహియా, ఇందుకాంత్ దీక్షిత్, ఎన్ యుజే శర్మ సాహు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం(తెలంగాణ), వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, తెలంగాణ ప్రతినిధులు కుడితాడు బాపురావు, బండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతినిధులు గవర్నర్ ఆనంద బోస్ ను సన్మానించారు.



# సామాజిక సేవలో చిగురు రేణుక రవికుమార్

**15 వ డివిజన్ మహిళల కోసం సొంత నిధులతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం..!**

**ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్**

వాయిస్ టుడే న్యూస్, మర్చి 17 బోడుప్పల్: బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ ఇంచార్జ్ సిగురు.రేణుక-రవికుమార్ వారి సొంత నిధులతో 15వ డివిజన్ లో వున్న అన్ని కాలనీల మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని బోడుప్పల్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ కొత్త.లక్ష్మి-రవి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా రేణుక-రవి కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డివిజన్ లోని వివిధ కాలనీలలో ఇప్పటికే అనేక అభివృద్ధి మరియు సామజిక కార్యక్రమాలు తమ సొంత నిధులతో చేసినట్టు తెలియజేసారు. ఇప్పటినుండి కాలనీల అభివృద్ధి తో పాటు, కాలనీల ప్రజలు స్వయం సంవృద్ధి చెందే విధంగా తోడ్పాటు అందించాలని నిర్ణయించుకోవటం జరిగింది.అందులో భాగంగానే 15వ డివిజన్ మహిళలు స్వయం సంవృద్ధి పొందేలాగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్టు తెలియజేసారు.ఈ శిక్షణ కార్యక్రమం సంవత్సరం పొడువు ఆదివారం తప్ప అన్ని రోజుల్లో అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల మహిళలందరూ ఈ కార్యక్రమము ద్వారా లబ్ది పొందాలని వారు తెలియజేసారు.

డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ మాట్లాడుతు.. ఇలాంటి సామజిక సేవ కార్యక్రమం చేపట్టినందుకు సిగురు.రేణుక-రవికుమార్ ని అభినందించటం తో పాటు ఇక ముందు ఇలాంటి అనేక సామజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలని పొందాలని ఆకాంక్షించారు. ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వివిధ కాలనీల నుండి సుమారు రెండు వందల మంది మహిళలు పాల్గొనటం తో పాటు శిక్షణ పొందటం కోసం వారి పేర్లు నమోదు చేసుకోవటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,

15 వ డివిజన్ ఇంచార్జ్ రేణుక రవికుమార్, టెలిఫోన్ కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, టెలిఫోన్ కాలనీ జిఎస్ రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి ప్రెసిడెంట్, అంజయ్య, 15వ వార్డు బిఆర్ఎస్ ఉమెన్ ప్రెసిడెంట్ ఆరోగ్య మేరీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ లీడర్స్ తల్కశత్రుజ్ఞ, కందగట్ల మహేష్, కలురి చందర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుత్తి శంకర్, శ్రీరామ్, ఎస్ కే పాషా, చంద్ర రెడ్డి, రజనీకాంత్, రమేష్, నరేష్, ఎం.వెంకట్ నర్సు , పండు గౌడ్ , ఆర్ .రాజేందర్ , లక్షమయ్య నేత , కే.వెంకటేష్ , ఎస్ .వెంకటేశ్వర్లు , ప్రశాంత్ , సతీష్ , కే. పండ,యాదవ్ , మహేష్,మ్యాదరి , రామ్ శెట్ట,విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలు ముగిసేంత వరకు ప్రజావాణి రద్దు



రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: మార్చి17 (వాయిస్ టుడే) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ గత ఫిబ్రవరి 26వ తేదీ నుండే అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం తాజాగా లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా, పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# మల్ రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ను గోవర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం: మార్చి17 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, పలు శాఖల కార్పొరేషన్లకు చైర్మన్ లను నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మల్రెడ్డి రాంరెడ్డికి, తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ శాఖ చైర్మన్ గా నియమించిన సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డిని, తన నివాసంలో కలిసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్, ఎన్ను గోవర్ధన్ రెడ్డి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డికి, తమకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ శాఖ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



# పేద విద్యార్థులకు షిర్డీసాయిభక్త ట్రస్ట్ చేయూత

అబ్దుల్లాపూర్‌మెట్/ఇబ్రహీంపట్నం, వాయిస్ టుడే(మార్చి 17): అంతర్జాతీయ షిర్డీసాయిభక్త ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ నామసప్తాహం జరుగుతున్న సందర్భంగా పెద్దఅంబర్‌పేట్ పరిధి శాంతినగర్, సంతోష్ నగర్ కాలనీలకు చెందిన 11 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురు లెప్రసీ బాధితులకు బీపీ, షుగర్ ఆపరేటర్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ ఎస్.లక్ష్మీనరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, జనరల్ సెక్రటరీ సమంతకమణి, ట్రెజరర్ పవన్, స్లాప్ రాష్ట్ర అధ్యక్షుడు మనియాద రమేష్, ట్రస్ట్ సభ్యులు దాట్ల హన్మంతు, రాజు, సీతారామరాజు, సాంబశివరాజు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ టీపీసీసీ ఎస్సీ చైర్మన్‌గా నియమితులైన నాగారిగారి ప్రీతమ్

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే న్యూస్, మార్చి 17 మేడిపల్లి: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రీతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫెడరేషన్ అధ్యక్షులు చంచల నర్సింగరావు, పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ రాజు, మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రభుత్వ సంస్థల్లో జీవో 102 అమలు చేయాలి

### రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

### తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్

సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ సంస్థలలో దుస్తులను శుభ్రం చేసే విధులను రజకులకు సత్వరమే కేటాయించాలని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బస్వరాజు శంకర్ కోరారు. విధివిధానాలను ఖరారు చేసి జీవో 102 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమన్వయ కమిటీ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం కొన్నే సంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బస్వరాజు శంకర్ మాట్లాడుతూ 18 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్న రజకులను తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. ఫెడరేషన్కు 1000 కోట్ల నిధులు మంజూరు చేసి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పి వచ్చే జయంతిని ఘనంగా జరపాలని విజ్ఞప్తి చేశారు. అలానే ఉప్పల్ భగాయత్ లో రజకుల ఆత్మ గౌరవ భవనానికి మూడెకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి 10 కోట్లను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రయ్య, ముని మనుమరాలు శ్వేత, కమిటీ ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, బాలరాజ్, జయరాం, దుబ్బాక రమేష్, కుమారస్వామి, బ్రహ్మయ్య, గోపి, ముదిగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తమిళులకు తమిళ భవనం కావాలంటున్న తమిళులు

### తమిళ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్ ప్రతినిధి, మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ తమిళులకు భవనాన్ని నిర్మించి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ తమిళ సంఘం అధ్యక్షుడు ఎం కే బోస్ విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని కీస్ హై స్కూల్ లో తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. సంఘం అధ్యక్షుడు బోస్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో గత అనేక ఏళ్ల నుండి నివసిస్తున్న తమిళుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని విద్యా సంస్థల్లో తమిళులకు ప్రాధాన్యత కల్పించాలని, వారి మాతృ భాష తమిళంను బోధించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తమిళులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాల వారికోసం కేటాయించిన విధంగానే తమకు కూడా భవనం కేటాయించాలని కోరారు. ఈ భవనం నుండి తమ సేవలు మరింత విస్తృతంగా చేస్తామని వెల్లడించారు

# సాయిరాం కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య సర్వసభ్య సమావేశం



రాజేందర్ నగర్ స్పెషల్ కరస్పాండెంట్ (వాయిస్ టుడే):- మణికొండ కాలనీ సంక్షేమ సంఘాల సామూఖ్య సర్వసభ్య సమావేశం. ఈ సమావేశంలో పలు కాలనీ సంఘాల వారు మణికొండలో నెలకొన్న తీవ్ర మంచినీటి ఎద్దడి, మురుగునీరు వ్యవస్థ , ట్రాఫిక్ ఇబ్బందులు, ఇంటి పన్ను మదింపు విధానం లో జరుగుతున్న అవకతవకలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేయడం జరిగినది.

ఈ సమావేశం సీతారాం దూళిపాళ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సమాఖ్యలోని సీనియర్ కార్యవర్గ సభ్యుడు మరియు మారుతి కాలనీ నివాసస్థుడు వెంకటేశ్వరరావు గారి అకాల మరణం పట్ల సభ్యులందరూ అంజలి ఘటించడం జరిగినది. తదుపరి కార్యదర్శి ఆంజనేయులు సమాఖ్య యొక్క వార్షిక నివేదికను సభ్యులకు అందజేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తక్షణమే రెవెన్యూ, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మరియు మున్సిపల్ పురపాలక సంఘం వారు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగినన్ని నీటి ట్యాంకర్లు, వాటి ధర నిర్ణయం, నీటిని దుర్వినియోగం చేయకుండా అరికట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలగు వాటిపై విస్తృతస్థాయి అవగాహన కల్పించడం లాంటి చర్యలు చేపట్టాలని కోరడమైనది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ హైకోర్టుకు సమర్పించిన నివేదికను ఆధారంగా చేసుకొని ఇంటి పన్ను మదింపు విధానంపై పురపాలక సంఘం చొరవతో అవకతవకలను సరిదిద్దాలని, అందరికీ ఒకే రకమైన పన్ను మదింపు విధానం ఉండాలని తీర్మానించడం జరిగినది. సాయిరాం కాలనీ మరియు ఫ్రెండ్స్ కాలనీ జంక్షన్, ఆంధ్ర బ్యాంక్ జంక్షన్, మర్రిచెట్టు టు ఓయూ కాలనీ జంక్షన్ మొదలగుచోట్ల ట్రాఫిక్ రద్దీ నివారణ నిమిత్తం అక్కడున్న వైన్ షాపులను హొటలను తక్షణమే తొలగించాలని తీర్మానించడం జరిగింది. మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఉన్న పలు కాలనీలను మరియు గేటెడ్ కమ్యూనిటీలను సంఘటిత పరిచే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని తీర్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి ఆంజనేయులు వార్షిక పద్ధతులను సమావేశంలో ప్రవేశపెట్టి మంజూరు చేయించడం జరిగినది. . సాయిరాం కాలనీ సంక్షేమ సంఘం తరపున కన్నయ్య వందన సమర్పణతో సర్వే సభ్య సమావేశం ముగిసినది.



## దుండిగల్ గ్రామంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర

### - పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 17) : దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ దుండిగల్ ప్రజల కొంగు బంగారం గా కోరిన కోరికలు నెరవేరుస్తూ పూజలంకుంటున్న దైవం శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్ గోపాల్ రెడ్డి, నర్సిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తురి కృష్ణ, బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, బండారి మహేష్, హాజి నాయక్,లద్దిపీర్ల అరుణ్ గౌడ్, మలిపెద్ది హనుమంత్, చిన్నంగి మల్లేష్,మైలారం యాదగిరి, మహేష్,మంత్రి యాదగిరి, ఆలయ కమిటీ చైర్మన్ పిట్ల లక్ష్మణ, వైస్ చైర్మన్ ఉప్పరి కృష్ణ, సెక్రెటరీ జిన్నారం నాగరాజు, తలారి రాజ్ కుమార్, దొంతి మహేష్, రామారం జీతయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ కొరివి నర్సింగ్ రావు, ఎస్.వెంకటేష్, లక్ష్మణ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, మరియు ముదిరాజ్ సంఘం సోదరులు భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 17) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మరణించిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ముడిపి నరసింహా, రాజేశ్వరి దంపతులకు ఇద్దరు కుమారులు. గణేష్(28), లక్ష్మణ్ చింతల్ లో నివాసముంటున్నారు. శనివారం రాత్రి గణేష్, తన స్నేహితుడు సాయి తేజతో కలిసి బయటకు వెళ్తున్న అని చెప్పి తన ద్విచక్రవాహనంపై(%ూ08ఖూ%4448) వెళ్ళాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యరాత్రి అందజ 1:45 నిమిషాలకు సాయి తేజ, గణేష్ తండ్రి నర్సింహాకు ఫోన్ చేసి చింతల్ నుండి షాపూర్ నగర్ వెళ్తుండగా హెచ్.ఎం.టీ రోడ్ వద్ద బండి అదుపు తప్పి చెట్టుని ఢీ కొట్టమని తెలిపాడు. హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి చూడగా.. ఇద్దరికీ తీవ్ర రక్తస్రావంతో గాయాలతో పడివున్నారు. చికిత్స నిమిత్తం ఆర్.ఎన్.సీ ఆసుపత్రికి తరలించగా గణేష్ అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. సాయి తేజకు తీవ్ర గాయాలు అవ్వగా చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.




## ఓయూలో సే నో టు డ్రగ్స్ నినాదంతో 2 కే రన్

సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): భగత్ సింగ్ యువజన ఉత్సవాల్లో భాగంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ అధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి ఎన్సిసి గేటు వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మాట్లాడుతూ.. సే నో టు డ్రగ్స్ నినాదంతో 2కె నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో దశబ్ద కాలంగా యువత మాదకద్రవ్యాలు, మద్యం మత్తులో బానిసలై బంగారమైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గంజాయి,మత్తు పదార్థాలతో వ్యాపారం చేసే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భగత్ సింగ్ ఆశయాలను, ఆలోచనలను యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. ఫాసిస్టు బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టి, విద్య, ఉపాధి దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఎం శ్రీనివాస్ రెడ్డి,విజయ్ జావిద్, అశోక్ రెడ్డి, రవి నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## అభివృద్ధిపై సమీక్ష సమావేశం

### మౌళికవసతుల ఇప్పటికే 90శాతం పనులు పూర్తి, పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి: మార్చి 17(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆదివారం రోజు హాఫీజ్ పేట్ డివిజన్ లోని రామకృష్ణ నగర్ నందు కాలనీ వాసులు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,ముఖ్యంగా హాఫీజ్ పెట్/మాదాపూర్ డివిజన్ పరిధిలో ఇప్పటికే 90శాతం పనులు పూర్తి చేసాం అని,ఎన్నికలు పూర్తయిన వెంటనే పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,సురేందర్,వీరభద్ర రావు, వెంకటయ్య, ప్రభాకర్ రావు, బాలక్రిష్ణ, వంశీకృష్ణ, రంగారావు, కుమార్, సుబ్రహ్మణ్యం, సాయి యాదవ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణ, సత్యనారాయణ, విజయ్, శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, అజయ్, శశిధర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ప్రసాద్ రావు, మల్లికార్జున్, రామకృష్ణ, మహేందర్, మురళి, వాసు, మహిళలు శిరీష, పార్వతి, లక్ష్మీ, రాధిక,వరలక్ష్మి,శోభ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై రేవంత్ రెడ్డి, నందమూరి తారక రామారావు చిత్ర పటాలకు పాలాభిషేకం

### కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యం

### కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి : మార్చి 17(వాయిస్ టుడే) శేరిలింగంపల్లినియోజకవర్గం పరిధిలోని మియపూర్ డివిజన్ అల్విన్ కాలనీ చౌరస్తా నందు నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుక బడిన పేద మధ్యతరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం రోజు ముఖ్య అతిధులుగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు,ప్రజలతో కలిసి పాల్గొని తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కేబినెట్ మంత్రివర్గ సమావేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ బిడ్డల కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఈ రోజు కమ్మ కార్పొరేషన్ కు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,దనాయకులు ఇలియస్ షరీఫ్,నాగేశ్వరరావు,కావూరి ప్రసాద్,కొఠారి వెంకటేష్, సత్యనారాయణ, డివి ప్రసాద్,రాజేష్,ఆంజనేయులు యాదవ్,శ్రీనివాస్ గౌడ్, శేఖర్, సాయి, శ్రీకాంత్,రాంబాబు,వీరంజనేయులు,సాంబశివరావు,పోలిన సుబ్బా రావు చౌదరి,సుంకావల్లి భగవాన్, శ్రీకాంత్,పట్వారీ శశికాంత్,మాజర్,బ్రమయ్య,శ్రీనివాసరావు,రవి,అమర్,కె.ఎల్ నారాయణ, వేమూరి సాంబశివరావు,రవి కుమార్,నాయుడు,శ్రీను,వెంకట్ రెడ్డి,లోకేశ్వ రావు,వెంకట్ రెడ్డి,అశోక్,నరేష్,మహిళలు పార్వతి,శాంతా తదితరులు పాల్గొన్నారు..




## రీలిష్ & చేరిష్ షాప్ నూతన ప్రారంభోత్సవము

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి , మార్చి 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని శిల్ప వెన్యూ దగ్గర ప్రశాంత్ నాయుడు, మహేంద్ర ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన రీలిష్ & చేరిష్ షాప్ ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిధి గా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి రీలిష్ & చేరిష్ షాప్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , మాదాసు అశోక్ , వేణుగోపాల్ , పులగం సుబ్బు , రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గాదే శ్రీనివాస్, కౌశిక్ , పెద్ది రెడ్డి భరత్ వర్మ , సాయి వర్మ, నాగేంద్ర, కుమార్ చైతన్య , మాధవ నాయుడు , జయంత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్‌కి అభినందనలు



హైదరాబాద్ : మార్చి 17(వాయిస్ టుడే) మున్నూరుకాపు ముద్దుబిడ్డ, కాసుల బాలరాజ్ తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా సందర్భంగా వారికి తెలంగాణ రాష్ట్ర మునూరుకాపు మహాసభ అధ్యక్షులు, మణికొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, మించు ఆనంద్ రావు, తోట భూమన్న, హజారే రామ్మోహన్, మహాసభ మీడియా కమిటీ కన్వీనర్ కంచుకట్ల ప్రకాష్, మహాసభ మ్యారేజ్ బ్యూరో సలహాదారులు కొంతం సురేష్ బాబు, అనంతుల ప్రహ్లాద్, మున్నూరుకాపు మాసపత్రిక ఎడిటర్ కంచుకట్ల భాస్కర్, ట్రెజరర్ బిళ్ళకంటి రవికాంత్, గడేకర్ల సత్యనారాయణ, సప్పిడి శ్రీనివాసరావు, కొరవి వేణుగోపాల్, మున్నూరుకాపు ఫ్రీ కౌన్సిలింగ్ సెంటర్ సభ్యులు మంగు ఆనంద్, పుంజాల దత్తమూర్తి, కట్టెల సుభాష్ తదితరు కాసుల బాలరాజు కి శుభాకాంక్షలు తెలిపారు. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

## ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి : మార్చి17(వాయిస్ టుడే) మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. అదేవిధంగా ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఆదిత్య నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు ఆదిత్య నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ లియకత్, లీగల్ అడ్వైజర్ మహ్మద్ ఖాసీం రాజీ, అడ్వైజర్లు షోయబ్ రహమాన్, అబ్దుల్ అజీమ్, సయ్యద్ బాబు మియా, సెక్రటరీ సర్ఫరాజ్ మొయినుద్దీన్, జాయింట్ సెక్రటరీ షేక్ కాజా పాషా,సయ్యద్ జాహిద్, మహ్మద్ అష్రాఫ్ అలీ, ట్రెజరర్ విల్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గులాం సయ్యద్ అహ్మద్, సయ్యద్ కలిల్, మహ్మద్ దస్తగిరి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అస్లాం, మహమ్మద్ అజ్మద్ ,మహ్మద్ ఇమ్రాన్, సయ్యద్ కాజా పటేల్ ఎక్జిక్యూటివ్ మెంబెర్లు షేక్ అహ్మద్, ఎండీ నవాబ్, మహ్మద్ అజిమ్ మియా, ఏడుకొండలు,ముణ్ణి నాయక్, సయ్యద్ రజ్వాన్, స్నేహ, రాజేష్, మహ్మద్ గౌస్, షేక్ ఇమముద్దీన్, తులసి విజయ ప్రసాద్, సల్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ హమీద్, షేక్ అక్రమ్,మహ్మద్ అరిఫ్, ఎండీ . రఫీక్,మహ్మద్ షబ్బీర్, అజారుద్దీన్,ఫిర్ దోస్ , సలీమ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఒన్స్ అగైన్ టార్గెట్ 400

### ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి

కూకట్‌పల్లి : మార్చి 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి పరిధిలోని ఆదివారం పియన్ఎం హై స్కూల్ ఫిట్ (ఫోరం టు ఇంప్రూవింగ్ థింగ్స్ ) వారు నిర్వహించిన మోడీ ఒన్స్ అగైన్ టార్గెట్ 400 ం కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. మొదటగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ పఠంలోనే భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని రేపటి దేశ భవిష్యత్తు కోసం మోడీ అవసరం ఎంతో ఉందని పార్టీలకు అతీతంగా దేశ భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించుకోవాలని ప్రతి ఒక్క నాయకుడు ఓటర్ల వద్దకు వెళ్లి దేశానికి బిజెపి యొక్క అవసరం మోడీ మరియొక్కసారి ప్రధానమంత్రి అవితే దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందో వివరించి ప్రతి ఒక్క ఓటర్ని పోలింగ్ బూత్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించాలని కోరారు.





# రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చేర్మెన్ గా మానాల మోహన్ రెడ్డి

**– హర్షం వ్యక్తం చేసిన మానాల గ్రామస్తులు**

రుద్రంగి, మార్చి 17, వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రస్తుత రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా 37 మంది కార్పొరేషన్ చైర్మన్ లను ప్రభుత్వం నియమించగా మానాల మోహన్ రెడ్డి కి ఆ జాబితాలో చోటుదక్కింది. సీఎం రేవంత్ రెడ్డికి అనుచరిడిగా ఉన్న మానాల మోహన్ రెడ్డి జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు పలు ఎన్నికలకు ఇంచార్జి గా పనిచేశారు. ఊరు పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న మానాల మోహన్ రెడ్డి ఆయన రాజకీయా ప్రస్థానం మొట్టమొదటి సరిగా కోనసముందర్ సొసైటీ డైరెక్టర్ గా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా, కోనసముందర్ సొసైటీ కి రెండు సార్లు చేర్మెన్ గా, రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి గా, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు పోషిస్తూ చెరగని ముద్ర వేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్నప్పటికీ టికెట్ రాలేదు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అప్పగించింది. రాష్ట్ర అధిష్టానం చేర్మెన్ పదవి కేటాయించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీతో పాటు మానాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# శిలాఫలకాలు, ప్రారంభోత్సవములకే పల్లె దవాఖాన

**– ప్రారంభించిన మరుసటి రోజు నుండే పల్లె దవాఖానాలకు తాళాలు**

**– పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేవంటున్న వైద్య సిబ్బంది**



చందుర్తి, మార్చి17, వాయిస్ టుడే ప్రతినిధి: చందుర్తి మండలం లోని మరిగడ్డ మూడపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్వహించిన దవాఖానాలు ప్రారంభించి తాళాలు వేశారు. ఫిబ్రవరి రెండో తేదీ వరకు స్థానిక సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో రెండవ తేదీ రోజునే ఆగమేఘాలపైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ చేతుల మీదుగా ప్రారంభించారు. పల్లె దవాఖానాల్లో పూర్తిస్థాయిలో పనులు కాకముందే శిలాఫలకాలపై పేర్లు ఉండిపోతాయని స్థానిక సర్పంచులు ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మరిగడ్డ పల్లె దవాఖానలో విద్యుత్ సౌకర్యంతో పాటు మంచినీటి వసతులను ఏర్పాటు చేయించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. పక్కా భవనం ఉన్నప్పటికీ వసతులు లేకపోవడంతో మరిగడ గ్రామంలో నెలకు 1500 అద్దె చెల్లిస్తూ అసౌకర్యాల మధ్య పల్లె దనాఖానను కొనసాగిస్తున్నారు. మూడ పల్లి దవాఖానలో భవనంలోని పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో వినియోగించేందుకు వైద్య సిబ్బంది వెనుకడుగు వేస్తున్నారు. అంతేకాకుండా కిటికీల అద్దాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని మూడపల్లి గ్రామస్తులు తెలిపారు.



# 1039కి చేరిన పుస్తే మట్టెలా వితరణ..!

**నిరుపేద యువతి పెళ్లికి పుస్తె మట్టెల ప్రదానం చేసిన నేవూరి వెంకట్ రెడ్డి మమత**

వేములవాడ, మార్చి 17, వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కిష్టు నాయక్ తండాలో దరవత్ రామ్ సింగ్ కూతురు, గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన నర్సయ్య ఇరువురి యువతుల పెళ్లికి ఆదివారం సామాజిక కార్యకర్త ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి మమతలు సహకారంతో పుస్తె మట్టెలను ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ ద్యాగం నారాయణ, రాహుల్,హైమద్ కలసి అందచేశారు. ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డివారి తల్లిదండ్రు లైన కీర్తిశేషలు నేవూరి లక్ష్మి మల్లారెడ్డిల జ్ఞాపకార్థం ఇప్పటివరకు 1039 మంది నిరుపేద యువతుల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు వితరణ చేశారు.



# రాష్ట్ర స్థాయి విశిష్ట మహిళ పునస్కారం అవార్డు అందుకున్న వడ్డేపల్లి మహిళ వేణి పుష్ప మల్లేష్

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి ఆదివారం చెందిన వేణి పుష్ప మల్లేష్ ఆర్గానిక్ వ్యసాయం దాదాపు 7 సంవత్సరల నుండి చేస్తుందుకు వ్యవసాయ అధికారులు గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్తాయి లో విశిష్ట మహిళా పురస్కారం మా గ్రామము తరుపున సన్మానించడం జరిగింది రాష్ట్ర స్తాయి లో మా గ్రామాన్ని మంచి పేరు ప్రతిష్టలు తీసుకోని మా గ్రామ పేరు రాష్ట్ర స్తాయి లో నిలిపిందుకు మా గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సరిదాస్ ఆంజనేయులు పలువులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



# నేలకొరిగిన పంటలు పరిశీలించిన బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం శనివారం కురిసిన భారీ వర్షాలకు ఎడపల్లి మండలంలో వివిధ గ్రామాలలో వరి పంట క్రింది విధముగా నష్టం అంచనా ఆదివారం ఎకరములలో తానాకాలన్ 360, జైతాపూర్ 115, జమ్లం 140, పోచారం 70, ఎడపల్లి 95, ఇబ్రహీంపూర్ 105, అంబం 15, కుర్నాపల్లి 30, ఎడపల్లి శనివారం కురిసిన భారీ వర్షానికి గాను మండల వ్యాప్తంగా సుమారు 930 ఎకరాలలో వరి పంటలకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయాధికారి సిద్ధిరమేశ్వర్ అకాల వర్షాలకు బాపునగర్ ఎమ్మెల్సీ ఫారం నేలకొరిగిన పంటలను పరిశీలించిన కౌలు రైతుగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈ లింగం దగ్గర వరి పంటలు నేలకొరిగాయి ఆదివారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగినదినిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి పంట లు వర్షానికి పాడైపోయాయి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించడం రైతుల వద్దకు వెళ్లి పరిశీలించడం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తహర్బిన్ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి కరటూరి సత్యనారాయణ పోలా మల్కు రెడ్డి బంజ కామప్ప న్యావనంది సుభాష్ నాయుడు పోతున్న బంజ శంకర్ జనగం మోహన్ రెడ్డి కృష్ణారావు సూర్యనారాయణ దూపలి సాయి రెడ్డి విజయ్ గౌడ్ రాధా కిషన్ గౌడ్ బొబ్బిలి శ్రీనివాస్ ఐరన్ల నవీన్ దొడ్ల రవీందర్ రెడ్డి రత్నాకర్ రెడ్డి పరిగి సాయిలు శేఖర్ రెడ్డి నీరడి రవికుమార్ పలువురు కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణం



తొర్రూరు: మార్చి 17 వాయిస్ టుడే : ఎరుకల సామాజిక వర్గ అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ ఎరుకల సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి శైలజ కృతజ్ఞతలు తెలిపారు. ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వీరస్వామి తో కలిసి శైలజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు కావస్తున్నా ఎరుకల సామాజిక వర్గం నేటికీ అభివృద్ధి చెందలేదని, కనీస వసతులు లేకుండా దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. ఎరుకల సమస్యలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అనది కాలంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా పోరాడుతున్నప్పటికీ ఏ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పందుల పెంపకం, బుట్టల అల్లకం ద్వారా వచ్చే అరకొర మొత్తంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఎరుకలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ కు రూ. 500 కోట్లు కేటాయించడంతోపాటు, సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ మల్లయ్య, ఉపాధ్యక్షుడు రాయపురం శ్రీను, మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ సావిత్రి, నాగమణి, మానస, మాదగాని రమ, పెద్ద వంగర, మరిపెడ, కేసముద్రం మండల అధ్యక్షులు మాదగాని వెంకన్న, అంగటి రమేష్, వెంకన్న, మహిళ నాయకులు సాలమ్మ, ముత్తిలింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ విజయ కనక దుర్గ దేవాలయ వార్షికోత్సవము

కూకట్పల్లి, మార్చి 17(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజక వర్గం లోని కూకట్పల్లి హౌసింగ్ బోర్డు 6ఫేజ్ లోని శ్రీ శ్రీ శ్రీ విజయ కనక దుర్గ దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు అమ్మవారిని దర్శించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు చేసారు. అన్నదాన కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్మన్‌కు పుంజాల అలేఖ్య కి శుభాకాంక్షలు

**మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్**



హైదరాబాద్ : మార్చి 17(వాయిస్ టుడే) ప్రముఖ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ సతీమణి, మాజీ గవర్నర్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి, దివంగత పుంజాల శివశంకర్ కోడలు, పుంజాల ఆలేఖ్య తెలంగాణ నాటక సంగీత అకాడమీ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు పుంజాల దత్తమూర్తి, ప్రధాన కార్యదర్శి కట్టెల సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. పుంజాల అలేఖ్య వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించారని ఆకాంక్షించారు.

# స్వప్రయోజనాల కోసం అధికార పార్టీలో చేరిన బిలాల్

**గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్**



గోషామహల్ : మార్చి 17 ( వాయిస్ టుడే ) గత ఎన్నికల్లో గోశామహల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఒక నార్త్ ఇండియన్ కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తమ అధినేత కేసీఆర్ నిర్ణయించారని... ఆ నిర్ణయం మేరకే నంద కిషోర్ వ్యాస్ ( బిలాల్ ) కు టికెట్ కేటాయించారని గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రచారంలో కూడా కేటీఆర్ రెండు సార్లు నియోజకవర్గంలో ప్రచారం చేశరని గుర్తు చేశారు. అయితే నందు బిలాల్ అసమర్థత వల్ల గెలిచే సీటు ఒడిపోవాల్సి వచ్చిందన్నారు. అయిన పార్టీ గెలుపు కోసం తాము ఎంతో కృషి చేస్తామని ... దాని ఫలితంగానే 60 వేలకు పైగా ఓట్లు తమకు పడ్డాయన్నారు. స్వార్థ రాజకీయ నాయకుడైన బిలాల్ బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ... వెంటనే పార్టీని మారారని విమర్శించారు. గతంలో తాను ఓడిపోతే రాజకీయాలకు శాశ్వతంగా దూరమవుతామనని బిలాల్ మాట్లాడరన్నారు. ఇప్పుడు స్వప్రయోజనాల కోసం అధికార పార్టీలో చేరిన బిలాల్ పట్ల , నియోజకవర్గ ప్రజలు , వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తనకు ముఖ్యమంత్రి తెలుసు , మంత్రులు తెలుసు అని మళ్ళీ మాయమాటలు చెప్తాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా అతని పట్ల అప్రమత్తంగా ఉండాలని... ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఆయన పనులు ఉంటాయన్నారు. ఇలాంటి నాయకులు బిఆర్ఎస్‌ను వీడినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదని... బిఆర్ఎస్ ను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాము పని చేస్తామని ఆనంద్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్ , మహ్మద్ సలీం , మహ్మద్ గౌస్ ,అక్బర్ అలీ షరీఫ్ , నరేష్ గౌడ్ , జై , నగేష్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 17: పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి అని బోయినపల్లి ఎస్ ఐ దూలం పృథ్వీదర్ గౌడ్ విద్యార్థుల కు సుసించారు.సోమవారం నుండి మండలం లో జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు.పరీక్షల సమయంలో లో జిరాక్స్ సెంటర్ లు మూసివేయాలని తెలిపారు.ఎలాంటి మాస్ కాపీయింగ్ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# టీ. పి. సి. సి. వరంగల్ జిల్లా సోషల్ మీడియా వరంగల్ కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి కి సన్మానం



వరంగల్ మార్చి 16 వాయిస్ టుడే ప్రతినిధి: టీ పి సి సి వరంగల్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ గా నియమితులైన 42 వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు సోమ లక్ష్మి నీ డివిజన్ కాంగ్రెస్ మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు ఆదివారం నాడు పూల శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. రానున్న రోజుల్లో ప్రజల పార్టీ నాయకుల మన్ననలు పొంది మరింత రాణించాలని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు చాగంటి రెబల్, ప్రియాంక, అనూష , రజిత, లక్ష్మి, రమ, నిరోషా, నీలమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 18 మార్చి, 2024

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట పట్టణానికి చెందిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల ఇంద్రాసేవ,పట్టణ అధ్యక్షులు ఇస్రం కుమార్,పట్టణ ఇంచార్జి కొమ్ము వినయ్ కుమార్,ఉపాధ్యక్షులు మద్దెల రాంబాబు,తోపాటు సుమారు 70 మంది యువకులు గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో %ూజజ% సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు,కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మంచినీటి బావిని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట పట్టణంలోని వరమ్మ తోట బావి, ఫిల్టర్ బెడ్, నల్లాల బావిని, సందర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ బావులను, ఫిల్టర్ బెడ్ ను,వెంటనే మరమ్మత్తులు చేసి వేసవిలో పట్టణ ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా నీరు అందించాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందికి సూచించారు.ద

## తొర్రూర్ మున్సిపాలిటీలో గుర్తుతెలవని యాచకుడు మృతి

### మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



తొర్రూర్ మార్చి 17, వాయిస్ టుడే : ఓ యాచకుడు మృతి చెందిన సంఘటన తొర్రూరు మున్సిపాలిటీలో ఆదివారం చోటుచేసుకుంది గత 2 నెలలుగా ఓ యాచకుడు తొర్రూరు పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ కూలి పని సాగిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఆదివారం యాచకుడు మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బంది సంఘటనస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 2 నెలల నుండి ఒక యాచకుడు తొర్రూర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ బిక్షాటన. కూలి పని పోతు జీవనం కొనసాగిస్తున్నాడని అన్నారు. విషయం తెలుసుకున్న మేము ఘటనాస్థలికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది మరియు పోలీస్. మెడికల్ డిపార్ట్మెంట్ సహకారంతో యాచకుడి మృతదేహాన్ని తొర్రూర్ పోస్టుమార్టం సెంటర్ కు చిరునామా నిమిత్తం తరలించామన్నారు అదేవిధంగా ఓ యాచకుడు మృతి పట్ల స్పందించిన మున్సిపాలిటీ సిబ్బందికి పోలీసు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీ నాయక్. సి హెచ్ ఓ రాజ్ కుమార్. వార్డ్ ఆఫీసర్ ఆఫీసర్ దేవేందర్. బిక్షపతి. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అరుణోదయ హై స్కూల్‌లో యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

హుజుర్ నగర్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు దొంగల కార్తిక్ యాదవ్. దొంగల నాగవేణు యాదవ్. గాలి గురు సాయి. గడ్డం హుస్సేన్



ఆధ్వర్యంలో అరుణోదయ హై స్కూల్ లో టెన్త్ ఎగ్జామ్స్ రాస్తున్న స్టూడెంట్స్ కి ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దొండపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి , యూత్ అధ్యక్షులు గుజ్జులు యర్ర రెడ్డి ,స్కూల్ ప్రిన్సిపాల్ నిరంజన్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

అరుణోదయ హై స్కూల్ ప్రిన్సిపాల్ నిరంజన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఎగ్జామ్స్ సెంటర్లో నియమ నిబంధనలు పాటించాలి. ప్రతి ఒక్క విద్యార్థి ఎగ్జామ్స్ సెంటర్ కు 20 నిమిషాలు ముందుగా చేరుకోవాలి. ప్రతి ఒక్క ఎగ్జామ్ మంచిగా రాసి ఉత్తీర్ణులై మంచి విజయం తో మంచి మార్కులతో విజయం సాధించి . అరుణోదయ హై స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. యూత్ కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ.. అరుణోదయ హై స్కూల్లో చదివిన విద్యార్థులకు 10/10 వచ్చిన స్టూడెంట్‌కి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బహుమతిగా RS. 5000/ ఇస్తామని అన్నారు. అలాగే సెకండ్ వచ్చిన స్టూడెంట్ కి మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది.

# కక్షిదారులకు సత్వర న్యాయం దిశగా కోర్టులు పని చేయాలి

### హై కోర్ట్ జడ్జి కె.శ్రీ లక్ష్మణ్




నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ అదనపు జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ నామావరపు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ 1937 వ సంవత్సరంలో ప్రారంభమైన నర్సంపేట కోర్టుకు ఎంతో ఘన చరిత్ర కలిగి ఉందని,ఎంతో అనుభవజ్ఞులైన ప్రతిభ గల న్యాయవాదులు ఈ కోర్టులో పనిచేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టం అని తెలిపారు. ఈ కోర్టు ద్వార అనేకమంది పేద ప్రజలకు న్యాయం చేకూర్చడం జరిగిందని తెలిపారు.కేసులు ఎక్కువ పెండెన్సీ ఉన్న కారణంగా అడిషనల్ కోర్ట్స్ మంజూరు చేశామని, ఇకనుండి సంవత్సరాల కొద్ది పెండింగ్ ఉన్న అనేక కేసులకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని తెలిపారు.న్యాయవాదులంతా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ,ప్రతిభను సంతరించుకుంటూ కక్షదారులకు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని కలిగించెలా చేయాలని కోరారు.

ఈ సందర్భంగా నర్సంపేట బార్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు పూర్వకాలపు బిల్డింగ్ ను రెనోవేషన్ చేయించాలని, రికార్డు రూమ్లను సరైన రీతిలో భద్ర పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా అదనపు జిల్లా న్యాయస్థానాన్ని నర్సంపేటకు మంజూరు చేయాలని కోరగా నేటి ముఖ్య అతిథులైన జడ్జిలు సానుకూలంగా స్పందించారు. నేటి కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైగా న్యాయవాద వృత్తిలో నర్సంపేట కోర్టులో పనిచేస్తున్న సీనియర్ న్యాయవాదులు ముఖ్య అతిథులచే సన్మానం పొందారు.

ఈ కార్యక్రమంలో హై కోర్టు రిజిష్టర్ నందికొండ నర్సింగరావు వరంగల్ జిల్లా న్యాయమూర్తి రాధాదేవి, హన్మకొండ జిల్లా న్యాయమూర్తి కృష్ణమూర్తి,సబ్ జడ్జి సాయి కుమార్,జూనియర్ సివిల్ జడ్జి శిరీష మరియు జిల్లా లోనీ వివిధ కోర్టు ల న్యాయమూర్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ కార్యదర్శి సీలువేరు కిరణ్ కుమార్ ఉప అధ్యక్షుడు పుట్టపాక రవి సీనియర్ అద్వకేట్ అంబటి శ్రీనివాస్ ,కొడిదెల సంజయ్ కుమార్,తండా సరంగపాని, తోగరు నర్సింహారెడ్డి,అర్ లక్ష్మీ నారాయణ,,షేక్ రెహముద్దిన్, మోటు రీ రవి, పోనుగొటి అజయ్, కొడెం శ్రీధర్, జన్ను మహెంధర్, టీ సునిత,డి రంగనాధ స్వామి, గుళ్ల ప్రభాకర్, మంకలి ప్రభాకర్, తిరుమల్ చౌహాన్, బొడ్డుపెల్లీ అజయ్, టి స్రవంతి , నాగుల రమేష్,చాగంటి సూరయ్య,జంపాల కెదారి, కోంగరి రాజు,రాజేందర్,మంచిక రమేష్, రఫీ,బోట్ల పవన్, తాళ్లూరి కృష్ణ,కంశాని అశోక్, నాందగిరి రజినీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి17) పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు. పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు,సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డినీ కలిసిన గెస్ట్ లెక్చలర్లు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి మార్చ్ 17: ఖానాపూర్ నియోజక వర్గం పలువురు లెక్చరర్లు ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని రోలింగ్ హిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కళాశాల గేస్ట్ లెక్చలర్లు ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ తమ ప్రధాన డిమాండ్ అయిన ఆటో రెన్యువల్ ,కన్సాల్డేడ్ పే గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వంలో అమలు చేయాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించి. నరేందర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో పాటుగా విద్యా కమిటీ మెంబెర్ అయిన కోదండరాం మరియు చిన్నారెడ్డి కలిసి మీ డిమాండ్, వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు Dr. కొర్ర ఈశ్వర్ లాల్, పీజీ గెస్ట్ లెక్చలర్ల జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కరుణాకర్ , లెక్చలర్స్ కిషోర్ ,హాము నాయక్, వెంకటేశ్వర్లు ఇంటర్ గెస్ట్ లెక్చరర్స్ శ్రీధర్ ఆచారి మరియు యాదయ్య పాల్గొన్నారు.



## సైదులు మృతి తీరని లోటు

సూర్యాపేట, మార్చి 17(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా పెన్పహాడ్, మండలం చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన అభ్యుదయ వాది,అయిత గాని సైదులు సంతాప సభ ఆదివారం జరిగింది. సైదులు అకాల మృతి పార్టీకి ,కుటుంబానికి తీరనిలోటని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనుగోటి నరేందర్, మాజీ ఉపసర్పంచ్ గడ్డం శేఖర్, అన్నారు. సైదులు తాను నమ్మిన సిద్ధాంతం కోసం ,కడవరకు పోరాడిన వ్యక్తి అని, ఎంతోమందికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వ్యక్తి సైదులు మరణం బాధాకరమని వారన్నారు. సైదులు చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్, సంజీవ్, నగేష్, గోపాలకృష్ణ, మిర్యాల సతీష్ తదితరులు నివాళులర్పించారు. సైదులు ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు. సైదులు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## 28న కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు







కోదాడ: మార్చి17 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గ ఎన్నిక కోసం సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ ప్రాంభించనున్నారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం సీనియర్ న్యాయవాది వేజెళ్ళ రంగారావు ను ఎన్నికల అధికారిగా నియమించారు. సహాయ ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు షేక్ జానీపాషా, ఆవుల మల్లికార్జున రావు లను నియమిస్తూ బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో తీర్మానించారు. ఎన్నికల ప్రక్రియ లో భాగంగా సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, ఈనెల 19న నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు. 21న నామినేషన్లు పరిశీలన అనంతరం అదే రోజు సాయంత్రం అర్హత కలిగిన నామినేషన్లు వివరాలు ప్రకటించనున్నారు. 22 న మధ్యానం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు వుందని, అనంతరం సాయంత్రం ఐదు గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలు ప్రకటించనున్నారు. ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యానం 3 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించి, గెలుపొందిన వారికి వివరాలు ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమకు సహరించాలని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులుగా నియమితులైన ప్రధాన ఎన్నికల అధికారి వేజెళ్ల రంగారావు, సహాయ ఎన్నికల అధికారులు షేక్ జానీపాష, ఆవుల మల్లికార్జున్ లు కోరారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

### TSUTF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి17) తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులకు సాధారణ టెట్ కాకుండా,ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా. రవి ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా TSUTF జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి . కిషోర్ సింగ్ అధ్యక్షతన కొత్తగూడెం టీచర్స్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా పాల్గొన్న చావారవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు టెట్ లేని కారణంగా ఆగిపోయాయని, ఇన్ సర్వీస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాధారణ టెట్ రాయడం వయసు రిత్యా , ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి ప్రమోషన్ ద్వారా అర్హత కలిగిన పోస్టులలో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ ప్రమోషన్లు లేక అనేక స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీనివల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోతారని దీన్ని నివారించుటకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరారు.



**అదేవిధంగా రాష్ట్రంలోని**

1.ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏ లను వెంటనే మంజూరు చేయాలని, 2.ట్రెజరీలలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని,

3.జడ్పీ జి.పి.ఎఫ్, టి.యస్ జి.యల్.ఐ మొదలగు చెల్లింపులను చెల్లించాలని కోరారు.

4. పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు 5.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా ఏర్పాటు చేయాలని కోరారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని నిలిచిపోయిన SGT ఉపాధ్యాయుల బదిలీలను వేసవి సెలవుల్లో చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యకలాపాల నివేదికలను కర్తవ్యాలను వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో TSUTF జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.కృష్ణ, ఉపాధ్యక్షులు వి.వరలక్ష్మి బి.మురళీమోహన్, కోశాధికారి, యస్.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్సులు ఎం వెంకటేశ్వర్లు జయరాజు, టి. శ్రీనివాస్, ఎం. కృష్ణారావు ఆర్. రమేష్ కుమార్, బి. రాము, ఎస్. విజయ్ కుమార్, కే.గంగాధర్, ఎం. రాజయ్య ,ఎం. రాజేశ్వరరావు, SK . యాకూబ్ పాష, రెసిడెన్షియల్ స్కూల్ బాధ్యులు శాంసన్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**కోదాడ డివిజన్‌లో 17 పరీక్ష కేంద్రాలు**

**పరీక్షకు హాజరుకానున్న 3285 మంది విద్యార్థులు**

**విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు...**

**పరీక్షా కేంద్రంలో సెల్‌ఫోన్ నిషిద్ధం.... అనుమతి లేదు**

**కోదాడ, అనంతగిరి, మునగాల, చిలుకూరు, నడిగూడెం మండలాల ఎంఈఓ సలీం షరీఫ్**



కోదాడ, మార్చి17 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ డివిజన్ లోని కోదాడ అనంతగిరి చిలుకూరు మునగాల నడిగూడెం మండలాల్లో నేటి సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ మండలాల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు. ఐదు మండలాల్లో 17 సెంటర్లలో మొత్తం 3285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 1715, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 1570 ఉన్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా కోదాడ మండలంలో 17 ప్రభుత్వ పాఠశాలలు 26 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల నుండి 656 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి1442 విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ఏడు ప్రభుత్వ పాఠశాలల నుండి 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతగిరి మండలంలో ప్రవేట్ పాఠశాలలు లేవని మొత్తం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని వీరిలో సగం మంది త్రిపురవరం సెంటర్ లో మిగతావారు కోదాడ సెంటర్లలో పరీక్షకు హాజరు కానునట్లు తెలిపారు. నడిగూడెం మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేట్ పాఠశాల ఉందని వీటిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 310 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మునగాల మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలల ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల నుండి 297 మంది విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి 54 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానునట్లు తెలిపారు. మునగాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిలుకూరు మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు ఒకటి ప్రైవేట్ పాఠశాల ఉందని ప్రభుత్వ పాఠశాలల నుండి 255 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. చిలుకూరు మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిన్డెంట్, డిపార్ట్మెంట్ అధికారి ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియామకం చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరికీ సెల్ఫోన్ అనుమతి లేదని అధికారులకు కూడా సెల్ఫోన్ అనుమతి లేదని చెప్పారు విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) పట్టణ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో రిలయన్స్ మార్ట్ పక్కన కీర్తిశేషులు డాక్టర్ మాధవ రెడ్డి స్మారకార్థం వేసవి కాలం నిమిత్తం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాధవ రెడ్డి ఉస్మానియా ఆసుపత్రిలో న్యూరో సర్జన్ గా వనపర్తి నియోజకవర్గ ప్రజలకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మందికి ఉచితవైద్య సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ , పట్టణ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ , జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు , జిల్లా నాయకులు చీర్ల జనార్ధన్ ,రాగి వేణు , మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్ , వెంకటనారాయణ , అబ్దుల్లా, ఎల్లయ్య ,హరి , నారాయణ రెడ్డి , మెంటపల్లి రాములు, వేనయ్య చారి ,సేవాదళ్ అధ్యక్షులు గొర్ల జానకి రాములు, జానంపేట నాగరాజు, సత్యనారాయణ ,రాంబాబు, నందిమల్ల సందీప్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవం



వనపర్తి మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా కేంద్రంలో ఆదివారం ఫైటర్స్ షోటోఖాన్ కరాటే - దూ అసోసియేషన్ వనపర్తి వారి ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులకు పోటీలు నిర్వహించి బెల్టులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యంత ప్రతిభ, సామర్థ్యాలు కనబరిచి విభాగాల వారీగా కలర్, బ్రౌన్, బ్లాక్ బెల్ట్ లు సాధించారని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఆరాధ్య,జయ వర్ధన్,ప్రణవ్,అవినాష్,లక్ష్మీ చైత్ర, కౌశిక్, హర్షిత, మాధవ్ సాయి కలర్ బెల్ట్ లు సాధించారన్నారు. ప్రణీత్ , సాత్విక్, మనోగ్న, తేజ బ్రౌన్ బెల్ట్ లు సాధించారని తెలిపారు. శ్రీజ, రచిత, ప్రణయ్ బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేయడం జరిగిందని ఫైటర్స్ షోటోఖాన్ కరాటే- దూ అసోసియేషన్ వనపర్తి వ్యవస్థాపకులు, ప్రధాన పరీక్షకుడు,మాస్టర్ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే విద్యార్థులు, కరాటే శిక్షకులు కిరణ్ చారి, రాజ్ కుమార్, శ్రీనిధి, వేదాంత్ కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సేవకు నిలువెత్తు నిదర్శనం... లయన్స్ క్లబ్

### ఘనంగా రీజియన్ 1 సమావేశం







మక్తల్ మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ 1 సమావేశం రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షులు అంబాదాస్ రావు, ప్రోగ్రాం చైర్మన్ బి.కొండయ్య, డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు కోటేశ్వరరావు, మహేంద్ర కుమార్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజియన్ 1 పరిధిలోని 17 లయన్స్ క్లబ్ లు బ్యానర్ ప్రెజెంటేషన్ చేపట్టారు. సుకన్య శేఖర్ జాతీయ పతాక వందనం చేపట్టగా... ఆడెం శీను దేశ ఘనత చదివి వినిపించారు. రీజియన్ చైర్ పర్సన్ గురించి సాయి జ్యోతి వెంకటయ్య చదివి వినిపించారు. అనంతరం పెద్దల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత చిన్నారి ప్రతీక భరతనాట్యం ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు, హైజీన్ కిట్స్ పంపిణీ చేశారు. ఆ తర్వాత అన్ని క్లబ్ లో నుంచి మహిళా సభ్యులను రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు శాలువాతో పాటు జ్ఞాపికలు అందించి సత్కరించారు. లయన్ సభ్యురాలు అరుణ టీచర్ మహిళా దినోత్సవం సందర్భంగా చక్కటి గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు మాట్లాడుతూ... మానవసేవయే మాధవ సేవ అని, రీజియన్ 1 పరిధిలోని 17 క్లబ్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. హంగర్ బ్లడ్ డొనేషన్ డయాబెటిక్ ఇతర కార్యక్రమాలు ఎన్నో చేశారని తెలిపారు. ఇతర లైన్స్ పెద్దలు, ప్రధాన వక్త రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ పరిధిలోని లయన్స్ సభ్యులు చేస్తున్న సేవ అత్యున్నతమైనదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ త్యాగ గుణం అనవరచుకోవాలని, త్యాగం చేసినప్పుడే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆ తర్వాత రీజన్ వన్ పరిధిలో అత్యుత్తమ సేవలందించిన క్లబ్ సభ్యులకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్లు, వివిధ క్లబ్ ల అధ్యక్షులు, లయన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు అంబాదాస్, సెక్రటరీ వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, నరేందర్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, సత్య ఆంజనేయులు, నాగరాజ్, సత్యనారాయణ, రామచంద్రప్ప, సిద్దలింగప్ప, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, శరణప్ప, వట్టం రతన్ కుమార్ గుప్తా, కిరణ్ , రాకేశ్ , మామిళ్ల పృథ్వీరాజ్, రవికుమార్ గౌడ్, అరుణ టీచర్, సుజాత టీచర్, జయశ్రీ టీచర్,తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చిన్ననాటి మిత్రుల ఆర్థిక సాయం

వాయిస్ టుడే ప్రతినిధి ఖానాపూర్ మార్చి 17: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన సల్ల రాజు కుటుంబానికి తమ చిన్ననాటి మిత్రులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు తమ చిన్ననాటి మిత్రుడు చనిపోవడంతో తల కొన్ని సహాయం చేసి 25500 చల్ల రాజు భార్య జ్యోతి కి అందజేశారు. సల్ల రాజు కూతురు పేరు మీదుగా ఫిక్స్ డిపాజిట్ చేయించారు సల్ల రాజు ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణానికి గురయ్యాడు జీవనోపాధికై వెళ్లి విదేశాలకు వెళ్లి వచ్చి 15 రోజులకే చనిపోవడంతో కుటుంబ రోదనలు మిన్నంటాయి కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయారు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నరేష్ అజీమ్ కృష్ణమూర్తి కాలేరి దివాకర్ డి రాజేశ్వర్ సంద రాకేష్ వేల్పుల అశోక్ ఆడెపు శ్రీనివాస్ సునీల్, మేసు గంగేశ్వర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే మాటిచ్చారు.... ఆమాటను నిలబెట్టుకున్నారు

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 15: ఉట్నూర్ మండలంలోని బోయవాడ (శాంతినగర్) కాలనీకి చెందిన అజయ్ అనే బాలుడు నరాల బలహీనతతో నడవలేని స్థితిలో ఉన్నాడు. గత కొద్ది రోజుల క్రితం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పొద్దు పొడుపు- బొజ్జన్న అడుగు కార్యక్రమంలో భాగంగా బోయవాడ(శాంతినగర్) కాలనీలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న క్రమంలో అజయ్ అనే బాలుడు నరాల బలహీనతో బాధపడుతూ...ఎక్కడ కదలలేని స్థితిలో ఉన్న ఆయన్ను చూసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మానవతా దృక్పథంతో ఆ బాలుడికి శనివారం రోజు ఉదయం 'వీల్ చైర్' ను అందజేశారు. ఈ సందర్భంగా ఆ బాలుడి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ బాలుడిని ఎవరు ఇప్పటివరకు పట్టించుకోలేదని ఎమ్మెల్యే బాలుడి బాధను తెలుసుకుని సమస్యను తీర్చడంతో సంతోషం వ్యక్తం చేసిన తల్లి తండ్రులు..ఈ కార్యక్రమంలో బిరుదుల లాజర్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, ఎస్.కె సలీం, మహబూద్,దుట రాజేశ్వర్, అహ్మద్,గొల్లపెల్లి నరసయ్య,సునీల్ మరియు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఎస్సై అజయ్ కుమార్



కోదాడ/నడిగూడెం ,మార్చ్17 (వాయిస్ టుడే ప్రతినిధి) పదవ తరగతి పరీక్షలు18-3- 2024 నుంచి 02-04-2024 వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ నందు మార్నింగ్ 9:30 నుంచి ఆఫ్టర్నూన్ 12:30 పీఎం వరకు జరుగుతాయి. అన్ని జీరాక్స్ షాప్స్ క్లోజ్ చేయాలనీ..200 మీటర్స్ వరకు స్తాని క తాసిల్దార్ ఆర్డర్స్ మేరకు 144 సెక్షన్ అమలు చేయబడుతుందనీ నడిగూడెం ఎస్ఐ ఈ అజయ్ కుమార్ తెలిపారు..

## 10వ తరగతి పరీక్షలకు పట్టిష్టమైన భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 17) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు.పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు మరియు విద్యార్థులు పోలీస్ వారి సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుంది కావునా ఇద్దరూ అంతకంటే ఎక్కువ మంది గుమి కూడ రాదు. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయబడతాయి.ముందుగానే వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. పరీక్ష రాయడానికి హాజరయ్యే విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగుతుంది. గేటు మూసివేసిన తర్వాత ఎవ్వరినీ లోపలికి అనుమతించరు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ నకు కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించాలి.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్



వనపర్తి మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో 17 మంది 10వ తరగతి విద్యార్థినులకు బిఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్, వార్డెన్ పద్మజ ఆధ్వర్యంలో ఫ్యాడ్ లు, పెన్నులను ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులు పది పరీక్షలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని వజ్రా రమేష్ అన్నారు.

# కృష్ణవేణి మేడమ్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**SFI నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్**

**ఏజెన్సీ గోపాల్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్**



వాయిస్ టుడే మిర్యాలగూడ ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్లు విషయం లో జరిగిన అవీనితి అక్రమాల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నల్లగోండ జిల్లా లో. బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల సమస్య విపరీతంగా వుందని హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య వున్నా దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నుంచి బిసి సంక్షేమ హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల చదువులు ముందు కు పోవాలని హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ శాఖ లో నల్లగొండ జిల్లా లో వర్కర్ల విషయంలో జరిగిన అవీనితి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ABCWO కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని నిరుపేద కుటుంబాల దగ్గర లక్షలు రూపాయలు వసూలు చేసిన ABCWO కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేసి జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి చేతులు మారినా లక్షల రూపాయలు ప్రభుత్వానికి రికవరీ చేసేవిధంగా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే ఈ మధ్య కాలంలో లో 62మంది ని నూతన వర్కర్లు గా నియమించి ఒక్కోక్క నిరుపేద కుటుంబాల వర్కర్ల దగ్గర కృష్ణ వేణి మేడమ్ 50000వేల రూపాయలు ఏజెన్సీ గోపాల్ రెడ్డి 5000రూపాయాలు తీసుకుని బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల విషయంలో చాలా గొల్ మాల్ జరిగింది . తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్ లో ABCWO కృష్ణ వేణి మేడమ్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ,బిసి సంక్షేమ హాస్టల్ రాష్ట్ర కార్యాలయం స్పందించి నల్గొండ జిల్లా ABCWOలో కృష్ణ వేణి మేడమ్ ,వేణు సేక్షన్ ఆఫిసర్ ఇద్దరు కలిసి లక్షల రూపాయలు సమ స్కాం చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జరిగిన అవీనితి అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చేతులు మారినా డబ్బులు ప్రభుత్వానికి రికవరీ చేయాలని లేని పక్షంలో SFI నల్లగోండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ నాయకులు వదుద్ శివ ముని తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కృషి ఎనలేనిది**



మక్తల్ మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిధి: ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని మఖ్తల్ ముదిరాజ్ సంఘ యూత్ నాయకులు మామిళ్ల పృథ్వీరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్రంలోని ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఎనలేని కృషి చేశారని అన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు తాజాగా ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్లు లో రాజేంద్ర నగర్ నియోజకవర్గంకు చెందిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు స్టేట్ డెయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం మరింత సంతోషకరమని అన్నారు. ముదిరాజ్ ల కల అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్పుపై సైతం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మ



వనపర్తి మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా అశ్విని రాధమ్మకు జిల్లా అధ్యక్షులు డి. నారాయణ నియామక పత్రం అందజేశారు. పెద్దమందడి గ్రామానికి చెందిన అశ్విని రాధమ్మ భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా ప్రారంభించి రెండు పర్యాయాలుగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, నేడు జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అశ్విని రాధమ్మ మాట్లాడుతూ.... బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా నన్ను ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి , అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, బి.శ్రీశైలం, జ్యోతి రమణ లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలుగా పార్టీ విస్తరణకై నిరంతరం శ్రమించి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహ కోశాధికారి జ్యోతి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ బండారు కుమారస్వామి, ఏ సీతారాములు, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి భాసెట్టి శీను, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్ ,మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, జిల్లా కార్యదర్శులు చిత్తారి ప్రభాకర్, ముప్పూరు చెన్నయ్య, బోయెల్ల రామ్మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సుగురు లక్ష్మి , కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

**వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి**

**రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు**

**చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేసిన వాల్మీకి బోయలు**



వనపర్తి మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) వాల్మీకి బోయ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల్ల రాములు పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి బోయిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి వాల్మీకి ఫెడరేషన్ గురించి, వాల్మీకుల ఎస్టీ జాబితా చేర్చే విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైచిలుకు బోయలున్నారని, వాల్మీకి బోయలు వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించిన 16 కార్పొరేషన్ ఫెడరేషన్ ప్రకటించిందని, దాంట్లో వాల్మీకి బోయల పేరు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 2009 సంవత్సరంలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫెడరేషన్ ఎత్తేశారని, మొన్న తీసుకున్న క్యాబినెట్ నిర్ణయంలో వాల్మీకి ఫెడరేషన్ లేకపోవడం చాలా బాధ కలిగించిందని, వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ మాకు ఎస్టీ హోదా ఖచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు, గొంది నాగార్జున, నరసింహనాయుడు, చిన్న అంజి, సురేష్, శివయ్య నాయుడు, వెంకటేష్, రామచంద్రయ్య, యశ్వంత్, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



అశ్వాపురం మార్చి 17 :(వాయిస్ టుడే) అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన గురజాల శ్రీను తన మొబైల్ ఫోన్ ను గత మూడు నెలల క్రితం ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడి వివరాలు నమోదు చేసి తాజా టెక్నాలజీ ద్వారా ఫోన్ ను గుర్తించి ఆదివారం బాధితుడికి అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మురళి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మాదిగలకు పన్నెండు శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యం

**మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి**

అశ్వాపురం మార్చి 17 :(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు పన్నెండు శాతం రిజ్వేషన్లను అందించే వరకు విశ్రమించేది లేదని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి లో మాదిగల మహా సమ్మేళనం కార్యక్రమం మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న కుల గణన లెక్కల ప్రకారం రిజ్వేషన్లను కేటాయించాలని తద్వారా మాదిగలకు మేలు జరుగుతుదన్నారు. బీజేపీ ప్రభుత్వం మరో మారు మాదిగలను మోసం చేసి ఓట్లు అడిగేందుకు ప్రయత్నించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. రానున్న రోజుల్లో మాదిగలను అందర్నీ ఏకం చేసి మరిన్నీ ఉద్యమాలు చేపడతామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కేసిఆర్ తో సమానంగా ఉద్యమాన్ని నడిపి అనేక కేసులు నమోదు అయ్యాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి దీరన్,మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు, సొంపల్లి తిరుపతి, ఎమ్ జే ఎఫ్ డివిజన్ అధ్యక్షులు కోడారి వెంకటేశ్వర్లు, గద్దల గౌతమ్, భానుప్రసాద్, చందూ, ప్రసాద్, ప్రదీప్,దేవమని, దుర్గారావు, నరేష్, రాజశేఖర్,శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## కాల్వ సుజాత కు వైశ్య కార్పోరేషన్ చైర్మెన్ పదవి వరించడం అభినంద నియమం

**జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్స్ అద్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య**





వాయిస్ టుడే ప్రతినిధి సూర్యాపేట జిల్లా : ఎన్నో ఏళు ్లగా ఎదురుచూస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న సోదరి కాల్వ సుజాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న సోదరి కాల్వ సుజాత అభినందనియురాలన్నారు. ఆర్యవైశ్యుల ఉన్న పేదలను గుర్తించి వైశ్య కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు తోడ్పాటునందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, సోదరి కాల్వ సుజాతకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

## తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా విజయ్ గణేష్




సిద్ధిపేట, మార్చి 17 (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా రజక ముఖ్య నాయకులు పాల్గొని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా విజయ్ గణేష్ చిన్నరంగారి నీ ఎంపిక చేశారు. నన్ను ఎంపిక చేసినందుకు తెలంగాణ రజక సంఘాల చైర్మన్ బసవరాజ్ శంకర్, కమిటీ సభ్యులకు నా యొక్క ధన్యవాదాలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒకే సంఘం ఒకే నాయకుడు రాష్ట్రవ్యాప్తంగా సంఘాలు ఎన్ని ఉన్నా రజక సంఘం ఒకటిగా పని చేస్తేనే ప్రభుత్వంతో కొట్లాడి హక్కులను సాధించుకునేందుకు నిజం చేకూరుతుందని అన్నారు.

## సుడా చైర్మన్‌గా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియామకం



కరీంనగర్ టౌన్, మార్చి 13( వాయిస్ టుడే): శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియమించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ విస్తీర్ణంలో బాగంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చైర్మన్ గా నియమించడం కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## బాల్కొండ నియోజకవర్గానికి ముడు కార్పొరేషన్ పదవులు రావడంతో బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్న వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



మండల అధ్యక్షులు మాట్లాడుతూ పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్న పార్టీ కోసం కష్టపడ్డ బాల్కొండ నియోజక వర్గ ముద్దు బిడ్డలు మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనీల్ (రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ) జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానలా మోహన్ రెడ్డి (రాష్ట్ర కోపరేటీవ్ అభివృద్ధి సంస్థ ) రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి (రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ) కి వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పార్టీకోసం కష్టపడ్డవారిని గుర్తించి కార్పొరేషన్ ఛైర్మన్లు గా నియమించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మానలా మోహన్ రెడ్డిని సన్మానించిన వేల్పూర్ CM మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అత్మారం



పార్టీ కష్టకాలంలో వున్నపుడు పార్టికోసం పని చేసినవారిని కాంగ్రెస్ పార్టీ ఎన్నటికి మర్చిపోదని సరైనా సమయంలో పార్టీ అందరిని ఆదుకుంటుందని ఎవరు అధైర్యా పడవలసిన పని లేదని ఆయన అన్నారు.అలాగే నూతన కార్పొరేషన్ ఛైర్మన్ లుగా ఎన్నికైనటువంటి మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనీల్(రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) కి రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి(రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ) కి మరియు పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇచ్చినటువంటీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా టినీ లేర్నర్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం

సిద్దిపేట: టినీ లేర్నర్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు .చిన్నారులు ఆటపాటలతో ముద్దు ముద్దు మాటలతో అన్యువల్ డే ఫంక్షన్ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అయోధ్య రెడ్డి 42 వ వార్డు కౌన్సిలర్ కాటం రఘురాం వచ్చి పిల్లలతో ముచ్చటించారు వారి ఆటపాటలకు, వారి చిన్ని చిన్ని పలుకులకు ముగ్దులం అయ్యామని చాలా సంతోషం వ్యక్తం చేశారు , ఈ వయసులోనీ పిల్లలతో తల్లిదండ్రులు కానీ టీచర్లు కానీ ప్రేమతోనే ఉండాలని పిల్లలు కు ప్రేమనే పంచాలని ప్రేమతోనే విద్యాబుద్ధులు చెప్పాలని ఇలా తల్లిదండ్రులకు టీచర్లకు పలు సూచనలు చేశారు, పెద్ద పిల్లలతో పోల్చినప్పుడు ఈ ప్లే స్కూల్లో చదువుతున్నటువంటి పిల్లలతో కొద్దిగా కష్టంగా ఉంటది ఐనా కూడా భవాని మేడం చాలా ఓపికతో పిల్లలతో మమేకమై స్కూల్ రన్ చేయడం చాలా అభినందనీయమని, ఈ చిన్నారి పిల్లలకు డ్యాన్స్ లు పాటలు మాటలు తో అన్యువల్ డే సెలబ్రేషన్స్ అద్భుతంగా నిర్వహించారని కితాబు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ నాయిని భవాని మేడం టీచర్లు పాల్గొనడం జరిగింది.